JANA SAINYAM

# జనసైన్యం

ప్రజల పక్షం జనసైన్యం

తెలుగు దినపత్రిక



కరీంనగర్ జిల్లా. సంపుటి 3. సంచిక 292 11 గురువారం జూన్ 2026 ఎడిటర్ గుంటపల్లిస్వామి https://epaper.janasainyam.in పేజీలు: 12 రూ.5




## సామాన్యులపై భారం వేసేందుకే వంట గ్యాస్, పెట్రోల్,డీజిల్ ధరలు పెంపు

**జనసైన్యం సిటి**

సామాన్య,పేద,మధ్యతరగతి కుటుంబాలపై భారం వేసి ఎందుకే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వంట గ్యాస్ ,పెట్రోల్,డీజిల్ ధరలు పెంచిందని దేశం అప్పుల ఊబిలోకి కోరుకుపోవడానికి ప్రధాని నరేంద్ర మోడీ కారణమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి ఆరోపించారు. వంట గ్యాస్, పెట్రోల్,డీజిల్, నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలను నిరసిస్తూ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు బుధవారం సిపిఐ కరీంనగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో కరీంనగర్ ఎంపిడివో కార్యాలయం చౌరస్తా నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు.కార్యాలయం లోపలికి చొచ్చుకెళ్ళేందుకు యత్నించడంతో పోలీసులు అడ్డుకున్నారు. పోలీసుల, సిపిఐ నేతల మధ్య తోపులాట జరగగా పలువురు నాయకుల చెక్కలు చనిపోయాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ ...కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సామాన్య ప్రజలపై రోజు రోజుకు పెనుభారం మోపుతుందని,విచ్చల విడిగా వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచుతుందని,ధరలు పెరగడం వల్ల ప్రజల






జీవనప్రమాణలపై ఆ ప్రభావం పడుతుందని ఆరోపించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేనాటికి దేశానికి 55 55 లక్షల కోట్లకు పైగా అప్పులు ఉంటే 12 సంవత్సరాలలో దానికి నాలుగింతలు పెరిగి దాదాపుగా 214 లక్షల కోట్లకు పైగా అప్పులు చేసిన మోడీ ప్రభుత్వం ప్రజలపై అడ్డగోలుగా పన్నుల భారం వేస్తుందని,అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు తగ్గినా ఇక్కడ మాత్రం ధరలు పెంచడమేంటని ప్రశ్నించారు.డబుల్ ఇంజన్ సర్కార్ వస్తాదని కళలు కంటున్న బీజేపీ 12 ఏళ్లలో వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు డబుల్ చేసిందని,ఇంకా పేరుతాయని సంకేతాలు ఇవ్వడం సిగ్గుచేటని,మరోవైపు నిత్యావసర వస్తువుల ధరలు కూడా పెంచిందని,75రూపాయలు ఉన్నత కిలో నూనె నేడు 165 రూపాయలు ఉందని,కంది,పెసర,శనిగ పప్పులు,నిత్యం వంటకు ఉపయోగపడే ప్రతీ వస్తువు ధర పెంచడంతో పేదల కొనుగోలు శక్తి పడిపోయిందని అన్నారు.దేశ సంపదను అదానీ,అంబానీ లకు దోచిపెడుతుందని,పెట్టుబడి దారులకు కోట్ల రూపాయల బకాయిలు మాఫీ చేస్తూ అనేక రాయితీలు ఇస్తుందని,దేశానికి అన్నం పెట్టే రైతులకు మాత్రం రుణాలు,రాయితీలు ఇవ్వాలన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నీరుగారి చెందిన పూనుకోవద్దు అని, కూలీల పొట్టలు కొడుతుందని,60 శాతం కేంద్రం 40% రాష్ట్రాలు ఆ పథకానికి నిధులు ఇవ్వాలని చెప్పడం దారుణమని,రాష్ట్రాల వాటా ధనాన్ని పెంచి రాష్ట్రాలపై భారం ేస్తుందని,హక్కులను హరిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కలిగించేందుకు ధరల పెరుగలపై సిపిఐ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తూ,దేశ వ్యాప్తంగా ఆగస్టు లో యాత్రలు చేస్తున్నామని, సెప్టెంబర్ లో ఛలో డిల్లీ కార్యక్రమం పిలుపునిచ్చామని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం కూడా ధరల పెరుగుదలపై కేంద్ర ప్రభుత్వంపై పోరాడాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి,నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్, బోయిని అశోక్, గూడెం లక్ష్మి,టేకుమల్ల సమ్మయ్య,బోయిని తిరుపతి,పిట్టల సమ్మయ్య, న్యాలపట్ల రాజు, కౌన్సిల్ సభ్యులు గోవిందుల రవి,బండ



రాజిరెడ్డి, చొక్కల్ల శ్రీశైలం,గజ్జి ఆయిలయ్య,ఉమ్మెంతల రవీందర్ రెడ్డి,లంకదాసరి కల్యాణ్,పైడిపల్లి రాజు, కసిరెడ్డి మణికంఠ రెడ్డి,కటికరెడ్డి బుచ్చన్న యాదవ్,బీర్ల పద్మ,కొట్టె అంజలి,నలువాల సదానందం,అందె చిన్న స్వామి,బోయిని వల్లభాయ్ పటేల్,చాడ శ్రీధర్ రెడ్డి,మావురపు రాజు,తేరాల సత్యనారాయణ,మచ్చ రమేష్,బామండ్ల పెల్లి యుగేందర్, ఇజ్జగిరి రామ్ గోపాల్,మాదారపు రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమాలు నిరూపిస్తే రాజీనామా చేస్తా



మంత్రి అడ్లూరి

**జనసైన్యం సిటి**

జగిత్యాల జిల్లాలో ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి అక్రమాలు జరగలేదని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేశారు.అవినీతి జరిగినట్లు నిరూపిస్తే మంత్రి పదవికి రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు. ఈ యాసంగి సీజన్లో జిల్లాలో రూ.1,215 కోట్ల విలువైన 5.08 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు. ధర్మపురిలో స్థానిక అవసరాలకే గోదావరి ఇసుక వినియోగిస్తున్నామని ఆయన అన్నారు.

## బడి మనది..స్వచ్ఛత బాధ్యత మనదే

2 వ పేజీలో

మంత్రి బండి సంజయ్ కుమార్

## శ్రీధర్‌బాబుపై విషప్రచారం మానుకోవాలి

1 వ పేజీలో

సుతారి లక్ష్మణ్‌బాబు, మంథేన వెంకటేష్

## ఘనంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలు

13వ పేజీలో

## అధికారులు సమన్వయంతో పని చేయాలి

14 వ పేజీలో




కలెక్టర్ చిత్రా మిశ్రా



తోట మోహన్ కు జన్మదిన శుభాకాంక్షలు



శ్రీనివాస్‌కు జన్మదిన శుభాకాంక్షలు



సురేష్ కు జన్మదిన శుభాకాంక్షలు

# శ్రీధర్‌బాబుపై విషప్రచారం మానుకోవాలి

**జనసైన్యం సిటి**

మంథని నియోజకవర్గ ప్రజల ఆదరణతో ఐదుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై, ఉమ్మడి రాష్ట్రంలో ప్రభుత్వ విప్‌గా పనిచేసిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుపై బీఆర్ఎస్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని కాంగ్రెస్ ఓబీసీ విభాగం రాష్ట్ర నాయకుడు సుతారి లక్ష్మణ్‌బాబు, జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి మంథేన వెంకటేష్ తెలిపారు.మంథని ఎమ్మెల్యే పుట్ట మధుకర్, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ చేస్తున్న వ్యాఖ్యలు సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయని వారు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర విభజనకు సంబంధించి అసెంబ్లీలో తీర్మానం చేసిన నాయకుడిగా, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న నేతగా శ్రీధర్‌బాబు గుర్తింపు పొందారని అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి రోజురోజుకు పెరుగుతున్న ప్రజాదరణను తట్టుకోలేక బీఆర్ఎస్ నాయకులు అసత్య ఆరోపణలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ప్రజలు అంగీకరించని భాష, ఆధారరహిత ఆరోపణలతో రాజకీయ లబ్ధి పొందాలనే ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు.పదేళ్లపాటు అధికారంలో ఉన్న అప్పటి టీఆర్ఎస్, ప్రస్తుత బీఆర్ఎస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజా విశ్వాసాన్ని





కోల్పోయిన బీఆర్ఎస్ నేతలు, ప్రజా మద్దతుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నాయకులపై నిరాధార ఆరోపణలు చేయడం మానుకోవాలని సూచించారు.శ్రీధర్‌బాబు నాయకత్వంలో మంథని నియోజకవర్గ అభివృద్ధితో పాటు రాష్ట్ర అభివృద్ధికి కృషి కొనసాగుతోందని, ఆయనపై వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు.

# బడి మనది...స్వచ్ఛత బాధ్యత మనదే


**జనసైన్యం సిటి**



ఎల్లుండి రేకొండలో 'స్వచ్ఛ పాఠశాల"కు హాజరై స్కూల్ ను శుభ్రం చేయనున్న బండి సంజయ్.ఈనెల 13న "స్వచ్ఛ పాఠశాల" పేరుతో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలన్నింటిని పరిశుభ్రం చేసే కార్యక్రమానికి ఊరూవాడా తరలిరావాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. "బడి మనది. ఆ బడిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిది. ఊరూవాడా కదలి వచ్చి "స్వచ్ఛ పాఠశాల" కార్యక్రమంలో భాగస్వాములు కండి. స్వచ్ఛంద సంస్థలు, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు సహా ప్రతి ఒక్కరూ కదలిరండి. ముఖ్యంగా రాజకీయాలతో సంబంధం లేకుండా బీజేపీ సహా అన్ని పార్టీల నాయకులు తమ తమ జెండా, ఎజెండా, పార్టీ కండువాలను పక్కన పెట్టి స్వచ్ఛందంగా తమ తమ గ్రామాల్లోని పాఠశాలలకు ఈనెల 13న ఉదయమే తరలిరండి. "స్వచ్ఛ పాఠశాల" పేరుతో ఆయా పాఠశాలలను పరిశుభ్రం చేసి సుందరంగా తీర్చిదిద్దే కార్యక్రమంలో పాల్గొనండి"అని కోరారు. "సర్కారు బడిని కాపాడుకుంటే... పేద, మధ్య తరగతి పిల్లల చదువుకు భరోసా కల్పించినట్లే. ఈ మహాయజ్ఞంలో ఊరూవాడా కదిలిరండి. బడిని బాగు చేసుకుందాం. మన ఊరి భవితకు బాటలు వేద్దాం." అని కేంద్ర మంత్రి బండి సంజయ్ పిలుపునిచ్చారు. మరోవైపు "స్వచ్ఛ పాఠశాల"లో భాగంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఈనెల 13న చిగురుమామిడి మండలం రేకొండ గ్రామానికి వెళ్లి అక్కడి పాఠశాలను పరిశుభ్రం చేసే కార్యక్రమంలో పాల్గొననున్నారు.

# పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత

**జనసైన్యం సిటి**



ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని తీగలగుట్టపల్లి 2వ డివిజన్‌లో పర్యావరణ పరిరక్షణ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ గారు, మై భారత్ జిల్లా యువజన అధికారి జి. తిరుపతి రెడ్డి గారు కలిసి పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన అవగాహన బ్రోచర్‌ను ఆవిష్కరించారు.

తెలంగాణ గాంధీ స్మారక నిధి, హైదరాబాద్, నేషనల్ యూత్ ప్రాజెక్ట్ (NYP), నిఫా (NIFA) సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది.ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రస్తుతం మానవ జీవనం ప్రకృతికి విరుద్ధంగా సాగుతోందని, చెట్ల నరికివేత, అడవుల అంతరించిపోవడం వల్ల భూతాపం పెరిగి తీవ్రమైన ఎండలు, వేడి కారణంగా జీవరాశులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అన్నారు. పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రస్తుతం పర్యావరణ పరిరక్షణపై శ్రద్ధ చూపకపోతే భవిష్యత్తులో ఆక్సిజన్ కోసం కూడా డబ్బు చెల్లించాల్సిన పరిస్థితులు తలెత్తే ప్రమాదం ఉందన్నారు. యువత సామాజిక బాధ్యతగా ముందుకు వచ్చి ప్రజల్లో పర్యావరణ చైతన్యాన్ని పెంపొందించాలని పిలుపునిచ్చారు.

అనంతరం మేయర్ ప్రజలకు మొక్కలను పంపిణీ చేశారు.


ఈ కార్యక్రమంలో మై భారత్ ప్రోగ్రామ్ ఆఫీసర్ రవీందర్, ఎన్వైపీ రాష్ట్ర అధ్యక్షుడు కె. యాదవరాజు, జి. రాజశేఖర్, గొల్లె తిరుపతి, యువ నాయకుడు గాండ్ల నరేశ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



మనోహర్ కు జన్మదిన శుభాకాంక్షలు



మల్లారెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు



శంకర్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు

# దేశ చరిత్రలో మహిళా సాధికారతకు తెలంగాణ ప్రభుత్వం కొత్త దిశ నిర్దేశించింది



మంత్రి పొన్నం ప్రభాకర్



**జనసైన్యం సిటి**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం మహిళా సాధికారత దిశగా దేశానికే ఆదర్శంగా నిలిచే కార్యక్రమాలను అమలు చేస్తోందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడమే కాకుండా, వారిని ఆర్టీసీ బస్సుల యజమానులుగా తీర్చిదిద్దిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిదేనని మంత్రి పేర్కొన్నారు. మహిళా శక్తి పథకం కింద మండల మహిళా సమాఖ్యలు తమ సొంత నిధులైన రూ. 199.08 కోట్ల పెట్టుబడితో 553 ɹ+ూ=ుజ బస్సులను కొనుగోలు చేసి సంస్థకు అద్దెకు ఇవ్వడం మహిళల ఆర్థిక స్వావలంబనకు, సమిష్టి శక్తికి ప్రతీకగా నిలిచిందన్నారు.

ఒకప్పుడు రుణాల కోసం ఎదురుచూసిన స్వయం సహాయక సంఘాల మహిళలు నేడు ఆస్తుల యజమానులుగా, పెట్టుబడిదారులుగా ఎదగడం తెలంగాణ ప్రభుత్వ మహిళా సాధికారత విధానాలకు నిదర్శనమని మంత్రి తెలిపారు. ఒక్కో బస్సుకు నెలకు రూ. 69,468 అద్దె లభిస్తుండగా, మొత్తం 553 బస్సుల ద్వారా ప్రతి నెల రూ. 3.84 కోట్ల ఆదాయం మహిళా సమాఖ్యలకు అందుతోందన్నారు. ఇప్పటివరకు రూ. 20.34 కోట్ల అద్దె ఆదాయం మహిళా సంఘాలకు చేరడం ఈ పథకం విజయాన్ని స్పష్టంగా చాటుతోందని చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళలు కేవలం లబ్ధిదారులుగా కాకుండా ఆర్థిక వ్యవస్థలో భాగస్వాములు, ఆస్తుల యజమానులు, ఆదాయ సృష్టికర్తలుగా మారుతున్నారని మంత్రి పేర్కొన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి కూడా ఈ పథకం ఎంతో దోహదపడుతోందన్నారు. అదేవిధంగా మహాలక్ష్మి పథకం విజయవంతమైన అమలులో ఈ బస్సులు కీలక పాత్ర పోషిస్తున్నాయని మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడంతో ఇప్పటివరకు 315 కోట్లకు పైగా మహిళా ప్రయాణికులు లబ్ధి పొందారని చెప్పారు. ఈ పథకం ద్వారా మహిళలు సుమారు రూ. 10,950 కోట్ల ప్రయాణ వ్యయాన్ని ఆదా చేసుకోగలిగారని పేర్కొన్నారు. మహిళలు ఆదా చేసుకున్న ఈ మొత్తాన్ని కుటుంబ అవసరాలు, పిల్లల విద్య, ఆరోగ్యం, స్వయం ఉపాధి మరియు చిన్న వ్యాపారాల కోసం వినియోగిస్తున్నారని మంత్రి వివరించారు. మహిళల చేతిలో మిగిలే ప్రతి రూపాయి కుటుంబ అభివృద్ధికి, సమాజ పురోగతికి దోహదపడుతుందని అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని మహిళా సమాఖ్యలకు మొత్తం 61 బస్సులు కేటాయించబడినట్లు మంత్రి తెలిపారు. ఇందులో కరీంనగర్ జిల్లాకు 16, రాజన్న సిరిసిల్ల జిల్లాకు 12, పెద్దపల్లి జిల్లాకు 15, జగిత్యాల జిల్లాకు 18 బస్సులు కేటాయించామని చెప్పారు. దీంతో ఆయా జిల్లాల్లో బస్సుల కొరత తగ్గి ప్రయాణికులకు మెరుగైన సేవలు అందడంతో పాటు మహిళా సంఘాలు స్థిరమైన ఆదాయ వనరును పొందనున్నాయని మంత్రి పేర్కొన్నారు. మహిళలను లబ్ధిదారుల నుంచి యజమానులుగా, భాగస్వాములుగా తీర్చిదిద్దడం తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం. మహిళా శక్తి పథకం ఆ దిశగా దేశానికే ఆదర్శంగా నిలిచే విప్లవాత్మక కార్యక్రమం అని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.



శ్రీనివాస్ కు జన్మదిన శుభాకాంక్షలు



శ్రీనివాస్ కు జన్మదిన శుభాకాంక్షలు



వెంకటేష్ కు జన్మదిన శుభాకాంక్షలు



శ్రీనివాస్ కు జన్మదిన శుభాకాంక్షలు



వెంకటరమణ చారి కి జన్మదిన శుభాకాంక్షలు

# పిల్లల ఆటలు ఆడే హక్కులను హరిస్తున్నామా !

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
ఆటలు పిల్లల జన్మ హక్కు

## (11 జూన్ "అంతర్జాతీయ ఆటల దినోత్సవం" సందర్భంగా)



బాల్యం ఆటలకు నెలవు. ఆటల్లో ఆనందాన్ని పొందడం చిన్నారులకు ఇష్టమైన ఏకైక దినచర్య. పిల్లలు, పాఠశాల విద్యార్థినీవిద్యార్థులు, యువత తప్పక ఆటలకు కొంత సమయాన్ని కేటాయించాలి. ఆటలతో అనేక ప్రత్యక్ష ప్రయోజనాలు ఉన్నాయి. పిల్లల సర్వతోముఖాభివృద్ధికి, వ్యక్తిత్వ వికాసానికి ఆటలు దోహదపడతాయి. చిన్నారుల్లో సృజనశీలత పెంచడం, సామాజిక నైపుణ్యాలను వృద్ధి చేయడం, ప్రపంచ పోకడల గూర్చి అవగాహన పరుచుకోవడం ఆటలతో సుసాధ్యం అవుతుంది. ఆటల ద్వారా పిల్లలు తమ బావోద్వేగాలను వ్యక్తం చేయడం, నిలకడను అలవర్చుకోవడం, కొత్త విషయాలను నేర్చుకోవడం, అమిత సంతోషాలను పొందడం జరుగుతుంది. ఆటలకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా పిల్లల్ని ఆల్-రౌండర్లుగా తీర్చిదిద్దడంతో పాటు వారి ఉజ్వల భవితకు గట్టి పునాదులు వేయడం, ఆత్మవిశ్వాసంతో కూడిన బాధ్యతగల పౌరులుగా తయారు చేయడానికి తల్లిదండ్రులు, సంరక్షకులు, ఉపాధ్యాయులు, విద్యాలయ యాజమాన్యాలు తొలి ప్రాధాన్యం ఇవ్వాలి.

**అంతర్జాతీయ ఆటల దినోత్సవం:**

ఆటలు ఒక వినోదాన్ని అందించే వేదికలు మాత్రమే కాదని, అన్ని వర్గాల, వయస్సుల వారికి ఆటలు ఒక సార్వత్రిక భాషగా జాతీయతాభావం, సాంస్కృతిక వికాసం, సామాజిక-ఆర్థిక ప్రగతి ముడిపడి ఉంటాయి. పిల్లలకు ఆటల ప్రాధాన్యాన్ని గుర్తించిన ఐరాస చొరవతో ఆటల ప్రయోజనాలను తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, సంరక్షకులు, విద్యాలయ యాజమాన్యాలు, ఉపాధ్యాయులు, పౌర సమాజానికి వివరించడానికి ప్రతి ఏట 11 జూన్ రోజున "అంతర్జాతీయ ఆటల దినోత్సవం (ఇంటర్నేషనల్ డే ఆఫ్ ప్లే)" పాటించడం ఆనవాయితీగా మారింది. 2026 అంతర్జాతీయ ఆటల దినం ఇతివృత్తంగా "ఆటను రక్షించండి, బాల్యాన్ని రక్షించండి (ప్రొటెక్ట్ ప్లే, ప్రొటెక్ట్ చైల్డ్‌హుడ్)" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు. పిల్లలకు చేరువగా ఆటలు తీసుకురావడానికి ప్రభుత్వాలు, వ్యాపార సంస్థలు, పౌర సమాజం కూడా ప్రాధాన్యతాక్రమంలో చొరవ చూపాలి. ఆటల సంస్కృతిని కాపాడడం, ప్రోత్సహించడం, అధిక ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా పిల్లల సర్వతోముఖాభివృద్ధి జరుగుతుందని తెలుసుకోవాలి.

**ఆటలతో బహుళ ప్రయోజనాలు:**

నేర్చుకోవడానికి ఓ శక్తివంతమైన వేదిక ఆట స్థలం మాత్రమే. ఆటలతో పిల్లల్లో మేధో, సామాజిక, భావోద్వేగ, ఆధ్యాత్మిక, మానసిక, శారీరక అభివృద్ధి జరుగుతుంది. ఆటల ద్వారా జట్టుతో కలిసి పని చేయడం (టీమ్ స్పిరిట్), క్రీడా స్ఫూర్తి పెంపొందించబడడం, నాయకత్వ లక్షణాలు పెరగడం, నిలకడను నేర్చుకోవడం, సామాజిక సవాళ్లను ఎదుర్కోవడం, ఓటమిని ఆకళింపు చేసుకోవడం, భయాన్ని జయించడం లాంటి ప్రయోజనాలు కలుగుతాయి. ఊహాశక్తి, సృజనశీలత, ఆవిష్కరణ ద్వారాలు తెరుచుకుంటాయి. ఆటల ద్వారా పాఠాలు సులభంగా అర్థం కావడం, సమగ్ర శ్రేయస్సు ఒనగూడడం, ఆశావహ దృక్పథం పెరగడం జరుగుతుంది. ఆటలు పిల్లల్లో మానసిక ఉత్సాహాన్ని, శారీరక దృఢత్వాన్ని కలిగిస్తాయి. ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్న యుద్ధాలు, సంక్షోభాలు, విపత్తుల సమయంలో పిల్లల పరిస్థితులు దుర్భరంగా ఉంటాయి. ఇలాంటి సమయాల్లో పిల్లల్ని సంతోష పెట్టడానికి ఆటలు మాత్రమే సరైన సాధనాలుగా పని చేస్తాయి.

**ఆటల ప్రాధాన్యం తెలియని పెద్దలు :**

నేటి విద్యావిధానంలో ర్యాంకులు, మార్కులు, గ్రేడ్ల వరదల్లో తల్లిదండ్రులు కూడా కొట్టుకుపోతున్నారు. పిల్లలు ఆడు కావడానికి తల్లిదండ్రులు సరైన సమయం కూడా ఇవ్వడం లేదు. ప్రపంచవ్యాప్తంగా 78 శాతం మంది పేరెంట్స్ ఆటలు అవసరమని భావించడంతో లేదని, 73 శాతం మంది పిల్లలు తమ తల్లితండ్రులు అనుమతించడం లేదని తెలపడం విచారకరం. పేదరికం, అవిద్య, సంక్షోభాలు, విపత్తులు, వివక్ష లాంటి అంశాలు పిల్లలను ఆటలకు దూరం చేస్తున్నాయి. ఆటల రూపంలో పాఠాలు నేర్పడం ఓ మహోన్నత బోధన పద్ధతి అని నేడు ప్లే స్కూల్స్ పేరుతో పాఠశాలలు వెలుస్తున్నాయి. ఆటల ఆధార బోధనలు పిల్లలకు సంతోషాలతో కూడిన చక్కటి, సులభమైన అవగాహనను కల్పిస్తున్నాయి. ఆటల ద్వారా పిల్లలకు ఓపిక, సహనం, సామాజిక సమ్మిళిత భావనలు, సంక్షోభాల నివారణ, శాంతి స్థాపన లాంటివి ఒనగూడుతాయి.

పిల్లలు ఆడుకోకవం వారి కనీస మానవ హక్కు. అలాంటి ఆడుకునే హక్కును హననం చేస్తే పిల్లల ఉజ్వల భవితకు తీవ్ర విఘాతం కలుగుతుంది. పిల్లల జీవితంలో ఆటలు ఓ చక్కటి ప్రవర్తనకు మార్గం చూపుతాయి. ప్రపంచ పోకడలను ఆకళింపు చేసుకోవడం, విశ్వ రహస్యాలను ఆవిష్కరించుకోవడం, తమ లక్ష్యాలు ధైర్యంగా చేరుకోవడం, చక్కటి సంభాషణాచాతుర్యాన్ని అలవర్చుకోవడం, భావోద్వేగాలను నియంత్రించుకోవడం, పరిపూర్ణ వ్యక్తులుగా ఎదగడం లాంటి ప్రయోజనాలు కలిగిన ఆటలను ఆడడానికి పిల్లలను ప్రోత్సహిద్దాం, వయస్సును మరిచి పిల్లలుగా మారుతూ వారితో కలిసి ఆటలు ఆడదాం. ఆటలు ఆనందాన్ని పంచే దివ్య సాధనాలని, అమూల్యమైన సంతోషాలను బహుకరించే వేదికలు ఆటలు మాత్రమే అని తెలుసుకుందాం, పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు ఆటలతో పునాదులు వేద్దాం.



నిరంజన్ చారి కి జన్మదిన శుభాకాంక్షలు



అలేఖ్యకు జన్మదిన శుభాకాంక్షలు

# కరీంనగర్ జిల్లా ప్రజలకు శుభవార్త






బ్యాడ్మింటన్ . టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు రంగంలో ఆసక్తిగలవారికి గంటకు 300 రూపాయల చొప్పున కోర్టును, బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు ఆటకు ఇవ్వబడును. ముందస్తు బుకింగ్ చేసుకున్న వారికి ఇవ్వబడును బుకింగ్ చేసుకోవాల్సిన

ఫోన్ నెంబర్

9246966660

## ఆట వేళలు

ఉదయం 5 గంటల నుంచి

రాత్రి 10 గంటల వరకు







మన కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో క్రీడాకారుల కోసం ప్రత్యేకంగా బ్యాడ్మింటన్. టేబుల్ టెన్నిస్ .క్యారం బోర్డు. చెస్. వంటి క్రీడలను ఇప్పుడు మన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో శిక్షణ ఇవ్వబడును. నిపుణులైన కోచులచే బ్యాడ్మింటన్. టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు వంటి క్రీడలలో శిక్షణ ఇవ్వబడును.కరీంనగర్ జిల్లా లోని విద్యార్థినీ విద్యార్థులను మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు నిపుణులైన కోచునులచే శిక్షణ ఇవ్వబడును.

ఆట వేళలు


ఉదయం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు

ఇండోర్ స్టేడియం క్రీడాకారుల కోసం తెరిచి ఉంచబడును. కావున ఆసక్తిగల క్రీడాకారులు విద్యార్థిని విద్యార్థులు శిక్షణ కోసం మరియు ఆట ఆడుకునే అందుకోసం సంప్రదించవలసిన ఫోన్ నెంబర్.9246966660








జనచిత్రం

జనసైన్యం





నరేందర్ కు జన్మదిన శుభాకాంక్షలు



సంపత్ కు జన్మదిన శుభాకాంక్షలు



వెంకటేశ్వర్లుకు జన్మదిన శుభాకాంక్షలు

# బహుముఖ ప్రజ్ఞాశాలి భారతీ రాజా

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

(10 జూన్ 2026 రోజు దివికేగిన ప్రముఖ సినీ దర్శకులు "భారతీరాజా"కు అక్షర నివాళి)

భారతీయ సినిమా మూగబోయింది. భారతీయ సినిమా రాజ్యానికి రాజు, 84 ఏండ్ల ప్రముఖ సినీ దర్శకులు పద్మశ్రీ భారతీ రాజా ఇక లేరు అనే వార్త సినీ అభిమానుల కంట కన్నీరు పెట్టించింది. పాత తరం సినిమాలు స్టూడియోలో మాత్రమే చిత్రీకరణ జరిగేది. ఆ సంప్రదాయానికి తెర దించి గ్రామీణ వాతావరణంలో సహజ ప్రకృతి అందాల నడుమ చిత్రీకరణకా శ్రీకారం చుట్టి మెప్పించారు. కార్తీక్, రాధ, రేవతి, రాధిక, విజయశాంతి, ముచ్చట్లా అరుణ, అలీ లాంటి ప్రముఖ హీరో, హీరోయిన్ స్థాయి నటీనటులను సినీ తెరకు పరిచయం చేసారు. అదే క్రమంలో సహాయ నటులుగా సత్యరాజ్, జనగరాజ్, వడివుక్కరసి, చంద్రశేఖర్, పాండియన్, నెపోలియన్ లాంటి వారిని కూడా వెండి తెరకు పరిచయం చేసారు.

**బహుముఖ ప్రజ్ఞాశాలి భారతీరాజా :**

17 జూలై 1941 రోజు అల్లి నగరం, తేణి జిల్లా, తమిళనాడులో మీనాక్షి అమ్మాళ్-పెరియమయతేవర్ దంపతులకు జన్మించిన బహుముఖ ప్రజ్ఞాశాలి భారతీరాజా తన సినీ ప్రస్థానంలో నటుడు, దర్శకుడు, నిర్మాత, కథా రచయిత, స్క్రీన్ ప్లే, డబ్బింగ్, గాయకుడిగా విశేష సేవలు అందించి అత్యంత ప్రజాదరణ పొందిన సినిమాలు నిర్మించి మన్ననలు పొందారు. వాస్తవికతకు అతి దగ్గరగా సినిమాలను నిర్మించడంలో దిట్ట భారతీరాజా. తమిళ, తెలుగు భాషల్లో పలు విజయవంతమైన సినిమాలకు దర్శకత్వం వహించి ప్రతి ఇంట్లో ఒక సభ్యుడిగా భావించి ప్రేమగా పిలుచుకునే స్థాయికి ఎదిగారు. నాలుగు దశాబ్దాల సినీ చరిత్రలో 40కి పైగా చిత్రాలను తెరకెక్కించి మెప్పించగలిగారు.

**తమిళ, తెలుగు వెండి తెర వెలుగు :**

భారతీరాజా సినీ ప్రస్థానం కన్నడ దర్శకుడు పుట్టణ్ణ కణగాల్ వద్ద సహాయకుడిగా ప్రారంభించి పలు దర్శకుల వద్ద సహాయ దర్శకుడిగా పని చేశారు. ఆయన కథ రాసి, దర్శకత్వం వహించిన "16 వయతినిలే (పదహారేళ్ళ వయసు)" తమిళ/ తెలుగు సినిమాతో సరి కొత్త శైలికి శ్రీకారం చుట్టి రికార్డులు బద్దలు కొట్టి తన సత్తా చాటున్నారు. తన తదుపరి సినిమా "కిళకే పోగుల రైల్ (తూర్పు వెళ్లే రైలు)" సినిమాకు కూడా దిగ్విజయంగా ప్రదర్శించబడి విమర్శకుల మన్ననలు సహితం ఆకర్షించారు. అదే క్రమంలో విభిన్న కథా నేపథ్యంతో "సిగప్పు రోజాక్కల్ (ఎర్ర గులాబీలు)" చిత్రాన్ని రూపొందించి తన వైవిధ్యతను చాటుకున్నారు. పలు విజయవంతమైన తమిళ సినిమాలకు (నిళల్గల్, తిక్ తిక్ తిక్, అలైగల్ ఓయివతిల్లై, మణ్ వాసనై, ముదల్ మరియాదై, వేదం పుదితు, కరుత్తమ్మ, కిళక్కు చీమయిలే లాంటి) దర్శకత్వం వహించడం, నిర్మాతగా రుజువు చేసుకోవడం జరిగింది. భారతీరాజా దర్శకత్వంలో టీవీ ధారావాహికలను కూడా నిర్మించారు.

**విజయవంతమైన తెలుగు చలన చిత్రాల దర్శకుడు:**

1977లో తమిళంలో '16 వయాతినిలే' అనే తొలి సినిమాతో దర్శకుడిగా ప్రస్థానం ప్రారంభించి తెలుగులో కూడా 'పదహారేళ్ళ వయసు' అనే పేరుతో తెలుగులో కూడా రీమేక్ చేసి రికార్డులు బద్దం కొట్టారు. ఆయన దర్శకత్వంలో విడుదలైన "సీతాకోకచిలుక" సినిమాకు తెలుగు ఉత్తమ చిత్రంగా భారత జాతీయ చలనచిత్ర పురస్కారంతో పాటు ఉత్తమ దర్శకుడిగా నంది పురస్కారాన్ని కూడా గెలుచుకున్నారు. మంగమ్మగారి మనుమడు సినిమాకు కథ అందించడమే కాకుండా పల్నాటి పౌరుషం చిత్రానికి స్క్రీన్ ప్లే అందించి తానేమిటో రుజువు చేసుకున్నారు. పెల్లెటూరు పరిమళాలు, గ్రామీణ హరిత తివాచీలు, ఊరు వాడ అమాయక ప్రజల మనసును తెరపైన హృద్యంగా, మనోహరంగా చూపించడం కృతకృత్యులయ్యారు. సీతాకోకచిలుక, ఎర్ర గులాబీలు, టిక్ టిక్ టిక్, యువతరం పిలిచింది, ఈ తరం ఇల్లాలు, కొత్త జీవితాలు, మంగమ్మ గారి మనుమడు, ఆరాధన, జమదగ్ని, సార్ లాంటి పలు తెలుగు చిత్రాలను నిర్మించారు.



**భారతీ రాజాను వరించిన పురస్కారాలు:**

భారతీరాజా సినీ విజయాలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రదానం చేయడం హర్షదాయకం. జాతీయ ఉత్తమ తెలుగు చలన చిత్ర (సీతాకోకచిలుక) దర్శకుడు,



ఆరు జాతీయ తమిళ ఉత్తమ చలన చిత్ర దర్శకుడు, జాతీయ ఉత్తమ స్క్రీన్ ప్లే, ఏపీ ప్రభుత్వ నంది పురస్కారం, తమిళ సినీ పురస్కారాలు, నాలుగు ఫిలింఫేర్ ఉత్తమ దర్శకుడు అవార్డు, తమిళ ఉత్తమ చిత్రం, సైమా లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు లాంటి పలు ప్రతిష్టాత్మక పురస్కారాలు ఆయనను వరించాయి. రాబోయే తరానికి వీలుగా "భారతీరాజా ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సినిమా" సంస్థను స్థాపించి ఎందరో కళాకారులకు శిక్షణ ఇప్పించడంలో విజయవంతం అయ్యారు.

గ్రామీణ జీవితాలకు నూతన భాషను నేర్పించిన భారతీరాజా సినిమాలు స్వచ్ఛమైన ప్రేమను కవిత్వంగా, అనుబంధాలను ఆకర్షణీయంగా, ఆనందాలను హృద్యంగా, బాధలను గుండెల్లో గుచ్చుకునే విధంగా, భావోద్వేగాలను మనసుల్లో దిగేలా వెండి తెరపై చూపించారు. 84వ ఏట భారతీరాజా తీవ్ర అనారోగ్యంతో చికిత్స పొందుతూ చెన్నై ఆసుపత్రిలో 10 జూన్ 2026 రోజు గుండె పోటుతో తుది శ్వాస విడిచారు. "ప్రకృతి కాంత"కు ముగ్దుడైన భారతీరాజా పల్లె అందాలను తెరపై పండించారు.



శ్రీనివాస్ కు జన్మదిన శుభాకాంక్షలు



మహిపాల్ కు జన్మదిన శుభాకాంక్షలు



వేల్పుల వెంకటేష్ కు జన్మదిన శుభాకాంక్షలు



లక్ష్మణ్ కు జన్మదిన శుభాకాంక్షలు



మహమ్మద్ నయీమ్ కు జన్మదిన శుభాకాంక్షలు

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర చిరంజీవి యువత అధ్యక్షుడు వేల్పుల వెంకటేష్ జన్మదిన వేడుకలు




తెలంగాణ రాష్ట్ర చిరంజీవి యువత అధ్యక్షుడు వేల్పుల వెంకటేష్ జన్మదిన వేడుకలు బుధవారం కరీంనగర్లో పలుచోట్ల ఘనంగా నిర్వహించారు. అభిమానులు, మిత్రులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సామాజిక సంస్థల ప్రతినిధులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో ఇంటర్నేషనల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు వేల్పుల వెంకటేష్‌కు పూల బొకేలు అందజేసి శాలువాలతో సత్కరించారు. ఆయన సామాజిక సేవా కార్యక్రమాలను కొనియాడుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

అదేవిధంగా కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న వేల్పుల వెంకటేష్ నివాసానికి వెళ్లి బొకే, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వేల్పుల వెంకటేష్ చిరంజీవి యువత రాష్ట్ర అధ్యక్షుడిగా పలు సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృతంగా చేపడుతూ ప్రజలకు సేవలందిస్తున్నారని అన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి ప్రజాసేవలో విశేష కృషి చేయాలని ఆకాంక్షించారు. జన్మదినాన్ని పురస్కరించుకుని నగరంలోని పలు ప్రాంతాల్లో ఆయన అభిమానులు, మిత్రులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు కేక్ కటింగ్ కార్యక్రమాలు నిర్వహించారు. పలు చోట్ల స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేపట్టి సమాజ సేవ పట్ల తమ నిబద్ధతను చాటుకున్నారు. ఈ కార్యక్రమాల్లో వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, ఇంటర్నేషనల్ వాకర్ గవర్నర్ అన్నమనేని సుధాకర్ రావు,గుడిపాటి రమణారెడ్డి, గొట్టిముక్కల రవీంద్ర చారి,వెల్ది సర్పంచ్ కిషన్ రావు,అశోక్ ,,శ్రీనివాస్ గౌడ్,సుమన్, సంపత్ శ్రీనివాస్ వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సామాజిక కార్యకర్తలు, వేల్పుల వెంకటేష్ మిత్రులు, శ్రేయోభిలాషులు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అమ్మాయిల ఆత్మరక్షణకు తైక్వాండో ఎంతో అవసరం





చల్లూరు గ్రామంలో జిల్లా యువజన మరియు క్రీడా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వేసవి తైక్వాండో శిక్షణ శిబిరం ఘనంగా ముగిసింది. నెల రోజుల పాటు కొనసాగిన ఈ శిబిరంలో గ్రామానికి చెందిన పలువురు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తైక్వాండో శిక్షణ అభ్యసించారు.

శిబిరం ముగింపు సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో శిక్షణలో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ సుచిత్ర మాట్లాడుతూ, ప్రస్తుత సమాజంలో అమ్మాయిలు ఆత్మరక్షణ విద్యను తప్పనిసరిగా నేర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తైక్వాండో వంటి మార్షల్ ఆర్ట్స్ ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ధైర్యం, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ పెంపొందుతాయని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి విద్యతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించిన తైక్వాండో కోచ్ బావు సంపత్‌ను గ్రామ సర్పంచ్ రామిడి సంపత్ రెడ్డి, ఉపసర్పంచ్ పసియుద్దీన్ ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు. గ్రామంలోని విద్యార్థులకు ఉచితంగా శిక్షణ అందించి వారిలో క్రీడాస్ఫూర్తి, ఆత్మరక్షణ నైపుణ్యాలను పెంపొందించడంలో ఆయన చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తైక్వాండో కోచ్‌లు చందు, రాకేష్, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



శ్రీకాంత్ కు జన్మదిన శుభాకాంక్షలు





భాస్కర్ కు జన్మదిన శుభాకాంక్షలు




## శాతవాహన యూనివర్సిటీ అభివృద్ధిలో ఉత్తర తెలంగాణ మేధావులు భాగస్వాములు కావాలి




**జనసైన్యం సిటి**

కరీంనగర్ పట్టణానికి చెందిన ప్రముఖ సీనియర్ చార్టెడ్ అకౌంటెంట్ లయన్ దురిశెట్టి నిరంజనా చారి జన్మదిన వేడుకలు శాతవాహన విశ్వవిద్యాలయంలో ఘనంగా జరగడం సంతోషంగా ఉందని వైస్ చాన్సిలర్ ఆచార్య యు. ఉమేశ్ కుమార్ అన్నారు. ఈ రోజు యూనివర్సిటీ సమావేశ మందిరంలో జరిగిన ఒక మీటింగ్‌లో భాగంగా నిర్వహించిన జన్మదిన వేడుకల్లో చారి గారిని శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. శాతవాహన యూనివర్సిటీ సర్వతోముఖాభివృద్ధిలో పూర్వ విద్యార్థులు, తెలంగాణ మేధావులు, విద్యాధికులు ఇతోధికంగా కృషి చేయాలని ఈ సందర్భంగా విసి ఉమేష్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో సన్మానం పొందిన సిఏ నిరంజనా చారి మాట్లాడుతూ స్వయం కృషితో ఉన్నత స్థాయికి ఎదగడం సంతోషంగా ఉందని, సమాజ శ్రేయస్సు కోరి పలు నిస్వార్థ సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని, యూనివర్సిటీ అభివృద్ధిలో తాను భాగస్వామ్యం తీసుకుంటున్నానని తెలిపారు. ఈ సమావేశంలో రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ కుమార్, విశ్రాంత ప్రిన్సిపల్ లయన్ కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి, యూనివర్సిటీ ఆచార్యులు హరికాంత్, శ్రీరంగ ప్రసాద్? తదితరులు నిరంజనా చారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## మోడీ ఆయురారోగ్యాలు బాగుండాలని బిజేపి ఇల్లంతకుంట ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు



**జనసైన్యం సిటి**

భారతీయ జనతా పార్టీ ఇల్లంతకుంట మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో మన భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారు భారతదేశ చరిత్రలోనే అత్యధిక రోజులు (4399) భారతదేశానికి సేవలందించిన ప్రధానమంత్రిగా చరిత్రలో నిలిచిపోతున్న సందర్భంగా మరియు దేశానికి అహర్నిశలు సేవలందిస్తూ వరుసగా 12 సంవత్సరాలు ప్రధానమంత్రిగా విజయవంతంగా పాలన సాగిస్తున్న గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారి ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు మరియు దేశాభివృద్ధి కోసం రామోజీపేట గ్రామంలోని శ్రీ సీతరామచంద్రుల దేవాలయం లో పూజ, అర్చన కార్యక్రమం చేయడం జరిగింది. భారతదేశాన్ని విశ్వగురువుగా తీర్చిదిద్దే దిశగా మోడీ గారి నాయకత్వం మరింత బలోపేతం కావాలని భగవంతుని ప్రార్థించారు.

సేవే లక్ష్యంగా 12 ఏళ్ల సుపరిపాలన అందించిన ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారి విజయవంతమైన పాలన కొనసాగాలని కోరుతూ రామాలయంలో అర్చనలు నిర్వహించడం జరిగింది.మోడీ గారి నాయకత్వంలో భారతదేశం అభివృద్ధి,ఆత్మనిర్భరత మరియు ప్రపంచ గౌరవం వైపు మరింత ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్, మండలం ఉపాధ్యక్షులు కూనబోయిన బాలరాజు మండల ప్రధాన కార్యదర్శి కారిక నవీన్ గూడెపుపల్లి సర్పంచ్ గుడెల్లి స్వప్న భాస్కర్, రామోజీపేట మాజీ సర్పంచ్ పెండ్యాల మేఘవ్వ, సీనియర్ నాయకులు అమ్ముల అశోక్ మండల కార్యవర్గ సభ్యులు పలమూరు రవి, దండ్ల సురేష్ కార్యకర్తలు రేగుల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు



ఆర్ణ కు జన్మదిన శుభాకాంక్షలు



రిషికి జన్మదిన శుభాకాంక్షలు



గిన్నె శ్రీధర్ కు జన్మదిన శుభాకాంక్షలు

## ప్రధాని కోసం ప్రత్యేక పూజలు నిర్వహించిన ఈటల.



**జనసైన్యం సిటి**

భారతదేశ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ ప్రధానిగా 12 సంవత్సరాల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా కీసరగుట్ట రామలింగేశ్వర స్వామి వారికి అభిషేకం చేసి మోడీగారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ కోరుకున్నారు. దేశ ప్రజలకు మరింత కాలం సేవాందించేలా దీవించాలని ప్రార్థించారు.

## ఉద్యోగ ఉపాధ్యాయులకు తక్షణమే పీఆర్సీని ప్రకటించాలి.

### టీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు M . A.ఖాద్రీ



**జనసైన్యం సిటి**

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయుల, పెన్షనర్ల , ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులకు సంబంధించిన పీఆర్సీని తక్షణమే ప్రకటించాలని తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు వీ.ూా.ఖాద్రీ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఈసందర్భంగా ఖాద్రీ మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు రోజు రోజుకు అగమ్యగోచరంగా మారుతున్నాయని పరిష్కరించాలని ఉద్యోగులందరూ సవినయంగా ముఖ్యమంత్రి గారిని విజ్ఞప్తి చేస్తున్నారు. మీరు చేయకపోతే మాకు గత్యంతరం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 1-7-2023 నుంచి అమలు చేయాల్సిన పీఆర్సీ 35 నెలలు గడిచినా అతపతా లేకుండా పోయిందని, 35 నెలల గడుస్తున్నా అరణ్య రోదనేనని సర్వత్రా చర్చనీయాంశం అయితుందని అన్నారు. హెల్త్ కార్డుల విషయంలో తొందరగా నిర్ణయం తీసుకొని జీతంలో నుంచి 1.5 %, కోతలు పెట్టారని గుండెలు బాదుకుంటున్నారు. ప్రభుత్వాలు మారినా ఉద్యోగుల తల రాతలు మారడం లేదని గ్రహణం పట్టినట్లైయిందని వాపోతున్నారు . ఇప్పటికైనా ప్రభుత్వం మానవీయ కోణంలో ఆలోచించి పరిష్కరించి పీఆర్సీ అమలు చేయాలని కోరుతున్నారు. ఉద్యోగ విరమణ పొందిన రోజునే ఉద్యోగుల ప్రయోజనాలు కల్పించాలని, ఉద్యోగ, ఉపాధ్యాయుల పెన్షనర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరారు.

## ఊషన్నపల్లి పాఠశాలకు నీటి ట్యాంకు కొనిచ్చిన డాక్టర్ సంపత్




**జనసైన్యం సిటి**

కాల్వశ్రీరాంపూర్ మండలం, ఊషన్నపల్లి ప్రభుత్వ ఇంగ్లీష్ మీడియం ప్రాథమిక పాఠశాల కు అదే గ్రామానికి చెందిన ప్రభుత్వ డాక్టర్ ముస్కు సంపత్ పదివేల రూపాయల విలువైన నీటి ట్యాంక్ (వాటర్ ట్యాంక్)ను కొనివ్వగా, బుధవారం గంగారం గ్రామ సర్పంచి రేకుల జ్యోతి చేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్యకు అందజేశారు. ప్రస్తుతం ఉన్న చిన్న నీటి ట్యాంకు రంధ్రాలు పడి కారుతోందని, పాఠశాల పిల్లల కోసం నీటి ట్యాంకు కొనివ్వాల్సిందిగా ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, డాక్టర్ ముస్కు సంపత్ ను కోరగా, ఆయన వెంటనే స్పందించారు. రూ.10 వేల విలువైన సింథటిక్ నీటి ట్యాంకును కొనిచ్చారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్యుడు డాక్టర్ ముస్కు సంపత్ ను శ్రీరాంపూర్ తహసిల్దార్, ఎంపీడీవో, ఎంఈఓ, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, గ్రామ సర్పంచి, వార్డు సభ్యులు, విద్యా కమిటీ చైర్మన్, సభ్యులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, పలువురు అభినందించారు. డాక్టర్ సంపత్ సేవా భావానికి, మంచి మనసుకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచి జ్యోతి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో సకల సౌకర్యాలతో పాటు నాణ్యమైన విద్య బోధన జరుగుతుందని, తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని ఆమె కోరారు. ఈ విషయంలో గ్రామంలోని పిల్లల తల్లిదండ్రులు అందరూ ముందుకు రావాలని కోరారు.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ ఊషన్నపల్లి ప్రభుత్వ పాఠశాలలోని పిల్లలకు చక్కని క్రమశిక్షణ, సత్ప్రవర్తన నేర్పించడంతోపాటు కార్పొరేట్ స్థాయికి దీటుగా ఉచిత నాణ్యమైన విద్యను అందిస్తున్నామని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల్ని ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోనే చేర్పించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సర్పంచి రేకుల జ్యోతి, విద్యా కమిటీ చైర్మన్ పెండ్లిస్వరూప, వార్డు సభ్యులు ఆవుల సునీత తిరుపతి, కూస లతరాజు, ముసుకు అంజయ్య, ముష్కే కుమారస్వామి, బొజ్జ వెంకన్న, మిరియాల మల్లేష్, చిక్కుల వంశీ, న్యాయవాది కూస సతీష్, ధరణి మణికంతాచారి, ప్రధానోపాధ్యాయులు ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయులు అమృత సురేష్ కుమార్, ఎడ్ల స్రవంతి, బండారి సరిత, పిల్లల తల్లిదండ్రులు, గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు.

# ద్రవ్యోల్బణం - ఆర్థిక వృద్ధి : ఈ సవాల్ ఎదుర్కోవడం ఎలా!?



డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్

భారత ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం ఒక క్లిష్టమైన కూడలిలో నిలబడి ఉంది.

ఒకవైపు వేగవంతమైన ఆర్థిక వృద్ధిని కొనసాగించాల్సిన అవసరం, మరోవైపు పెరుగుతున్న ద్రవ్యోల్బణాన్ని అదుపులో ఉంచాల్సిన బాధ్యత విధాన నిర్ణేతల ముందున్న ప్రధాన సవాలుగా మారింది. అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఈ రెండింటి మధ్య సమతుల్యత సాధించడం ఎప్పుడూ సులభం కాదు. అయితే ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న అనిశ్చిత పరిస్థితులు, యుద్ధాలు, ఇంధన ధరల హెచ్చుతగ్గులు, వాతావరణ మార్పులు, సరఫరా వ్యవస్థలో అంతరాయాలు వంటి అంశాలు భారతదేశం ఎదుర్కొంటున్న ఈ సవాలును మరింత క్లిష్టతరం చేస్తున్నాయి.




ఇటీవలి సంవత్సరాలలో భారతదేశం ప్రపంచంలోనే అత్యంత వేగంగా ఎదుగుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా గుర్తింపు పొందింది. కోవిడ్ మహమ్మారి తరువాత అనేక దేశాలు ఆర్థిక మాంద్యంతో పోరాడుతుండగా, భారతదేశం మాత్రం వృద్ధి రేటును నిలబెట్టుకోగలిగింది. సేవారంగం, సమాచార సాంకేతిక రంగం, తయారీ రంగం, మౌలిక సదుపాయాల రంగాలలో పెట్టుబడులు పెరగడం వల్ల దేశీయ ఆర్థిక కార్యకలాపాలు బలంగా కొనసాగుతున్నాయి. అయినప్పటికీ, ఆర్థిక వృద్ధి ఎంత ముఖ్యమో ధరల స్థిరత్వం కూడా అంతే ముఖ్యమైనది. ప్రజల ఆదాయం పెరిగినా, నిత్యావసర వస్తువుల ధరలు అదుపు తప్పితే ఆ వృద్ధి ప్రయోజనాలు సాధారణ ప్రజలకు చేరవు.

ద్రవ్యోల్బణం అనేది కేవలం ఒక ఆర్థిక గణాంకం మాత్రమే కాదు. అది ప్రజల దైనందిన జీవితాన్ని నేరుగా ప్రభావితం చేసే అంశం. బియ్యం, పప్పులు, కూరగాయలు, వంటనూనెలు, విద్యుత్, ఇంధనం వంటి అవసరమైన వస్తువుల ధరలు పెరిగినప్పుడు మొదట దెబ్బతినేది మధ్యతరగతి, పేద ప్రజలే. ముఖ్యంగా స్థిర ఆదాయం కలిగిన కుటుంబాలు, పెన్షనర్లు, రోజువారీ కూలీలు అధిక ధరల భారాన్ని ఎక్కువగా అనుభవిస్తారు. అందుకే ద్రవ్యోల్బణ నియంత్రణను ఏ కేంద్ర బ్యాంకు కూడా నిర్లక్ష్యం చేయలేదు.

అయితే ప్రస్తుత పరిస్థితిలో ద్రవ్యోల్బణానికి ప్రధాన కారణం ప్రజల అధిక కొనుగోలు శక్తి కాదు. అంతర్జాతీయ మార్కెట్లలో చమురు ధరల పెరుగుదల, పశ్చిమ ఆసియాలో కొనసాగుతున్న ఘర్షణలు, రవాణా వ్యయాల పెరుగుదల, సరఫరా గొలుసులలో ఏర్పడుతున్న అంతరాయాలు ముఖ్య కారణాలుగా కనిపిస్తున్నాయి. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం నుంచి ప్రారంభమైన ఇంధన మార్కెట్ అస్థిరత ఇంకా పూర్తిగా తొలగిపోలేదు. దానికి తోడు పశ్చిమ ఆసియాలో ఉద్రిక్తతలు పెరగడం వల్ల ముడి చమురు ధరలు మళ్లీ పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. భారతదేశం తన ఇంధన అవసరాలలో గణనీయమైన భాగాన్ని దిగుమతులపై ఆధారపడి తీర్చుకోవడం వల్ల అంతర్జాతీయ ధరల ప్రభావం నేరుగా దేశీయ ద్రవ్యోల్బణంపై పడుతోంది.

ఇలాంటి పరిస్థితుల్లో వడ్డీ రేట్లను పెంచడం ఒక్కటే పరిష్కారం కాదు. సాధారణంగా ఆర్థిక వ్యవస్థలో డిమాండ్ ఎక్కువై ధరలు పెరిగితే వడ్డీ రేట్లు పెంచడం ద్వారా డిమాండ్‌ను తగ్గించవచ్చు. కానీ సరఫరా వైపు సమస్యల వల్ల ధరలు పెరుగుతున్నప్పుడు వడ్డీ రేట్ల పెంపు పరిమిత ఫలితాలనే ఇస్తుంది. పైగా అధిక వడ్డీ రేట్లు పరిశ్రమలు, వ్యాపారాలు, గృహ రుణ గ్రహీతలపై అదనపు భారం మోపుతాయి. ఫలితంగా పెట్టుబడులు తగ్గి వృద్ధి మందగించే ప్రమాదం ఉంటుంది. అందుకే భారతీయ రిజర్వ్ బ్యాంక్ ప్రస్తుతం జాగ్రత్తగా వ్యవహరిస్తూ పరిస్థితులను పరిశీలించే విధానాన్ని అవలంబిస్తోంది.

మరోవైపు వ్యవసాయ రంగం పరిస్థితి కూడా ఆందోళన కలిగిస్తోంది. భారతదేశంలో ఇప్పటికీ కోట్లాది ప్రజల జీవనాధారం వ్యవసాయమే. రుతుపవనాలు బలహీనంగా ఉంటే ఆహార ధాన్యాలు, కూరగాయలు, పప్పుధాన్యాల ఉత్పత్తి దెబ్బతింటుంది. ఉత్పత్తి తగ్గితే ధరలు పెరుగుతాయి. అదే సమయంలో రైతుల ఆదాయం తగ్గుతుంది. ఇది గ్రామీణ వినియోగాన్ని కూడా ప్రభావితం చేస్తుంది. గ్రామీణ మార్కెట్లలో కొనుగోలు శక్తి తగ్గితే ద్విచక్ర వాహనాలు, ఎరువులు, సిమెంట్, వస్త్రాలు వంటి అనేక రంగాలపై ప్రభావం పడుతుంది. అందువల్ల వ్యవసాయం, ద్రవ్యోల్బణం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పరస్పర సంబంధం కలిగిన అంశాలుగా చూడాల్సి ఉంటుంది.

ప్రపంచ ఆర్థిక పరిస్థితులు కూడా భారతదేశానికి కొత్త సవాళ్లను విసురుతున్నాయి. అమెరికా, యూరప్, చైనా వంటి ప్రధాన ఆర్థిక వ్యవస్థల వృద్ధి మందగిస్తే భారత ఎగుమతులపై ప్రభావం పడుతుంది. విదేశీ పెట్టుబడిదారులు అనిశ్చిత పరిస్థితుల్లో సురక్షిత పెట్టుబడుల వైపు మొగ్గు చూపుతారు. దీంతో అభివృద్ధి చెందుతున్న దేశాల నుంచి మూలధనం బయటకు వెళ్లే అవకాశం ఉంటుంది. రూపాయి విలువలో హెచ్చుతగ్గులు దిగుమతి వ్యయాలను ప్రభావితం చేస్తాయి. అయినప్పటికీ భారతదేశం వద్ద ఉన్న విదేశీ మారక నిల్వలు ఈ తరహా షాక్‌లను కొంతవరకు తట్టుకునే సామర్థ్యాన్ని అందిస్తున్నాయి.

అయితే ఆర్థిక వృద్ధి గణాంకాలను మాత్రమే విజయ సూచికగా భావించడం సరిపోదు. వృద్ధి ఫలితాలు సమాజంలోని అన్ని వర్గాలకు చేరుతున్నాయా లేదా అనేది కూడా అంతే ముఖ్యమైన ప్రశ్న. జీడీపీ పెరుగుతున్నప్పటికీ నిరుద్యోగం కొనసాగితే, యువతకు తగిన ఉపాధి అవకాశాలు లభించకపోతే, ఆదాయ అసమానతలు పెరిగితే ఆ వృద్ధి సుస్థిరంగా ఉండదు. భారతదేశం ప్రస్తుతం ప్రపంచంలో అత్యధిక యువ జనాభా కలిగిన దేశం. ఈ జనాభాను ఉత్పాదక శక్తిగా మార్చగలిగితేనే దీర్ఘకాలిక అభివృద్ధి సాధ్యమవుతుంది.

అందువల్ల ద్రవ్య విధానం మాత్రమే అన్ని సమస్యలకు పరిష్కారం కాదని అర్థం చేసుకోవాలి. వ్యవసాయ ఉత్పాదకత పెంపు, నిల్వ సదుపాయాల విస్తరణ, రవాణా వ్యయాల తగ్గింపు, ఇంధన దిగుమతులపై ఆధారాన్ని తగ్గించడం, పునరుత్పాదక ఇంధన వనరుల అభివృద్ధి, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలకు ప్రోత్సాహం, ఉద్యోగాల సృష్టి వంటి చర్యలు సమాంతరంగా కొనసాగాలి. ఆర్థిక వృద్ధి, ద్రవ్యోల్బణ నియంత్రణ పరస్పర విరుద్ధ లక్ష్యాలు కావు. సరైన విధాన సమన్వయం ఉంటే రెండింటినీ సమర్థవంతంగా నిర్వహించడం సాధ్యమే.

భారత ఆర్థిక వ్యవస్థ పునాదులు ఇప్పటికీ బలంగానే ఉన్నాయి. అయితే ప్రపంచ అనిశ్చితి, ఇంధన ధరల ఒత్తిడి, వాతావరణ మార్పులు, ఆహార భద్రత సవాళ్లు, ఉపాధి సమస్యలు వంటి అంశాలను తేలికగా తీసుకునే పరిస్థితి లేదు. ముందుచూపుతో కూడిన విధానాలు, సమన్వయంతో కూడిన పాలన, ఉత్పాదక రంగాల బలోపేతం, సామాజిక న్యాయాన్ని దృష్టిలో ఉంచుకున్న అభివృద్ధి వ్యూహం ద్వారా మాత్రమే భారతదేశం ద్రవ్యోల్బణం - వృద్ధికి మధ్య ఉన్న ఈ సున్నితమైన మార్గాన్ని విజయవంతంగా అధిగమించగలదు.




## రేణికుంట గ్రామంలో 99 రోజుల ప్రగతి ప్రణాళిక గ్రామ సభ





తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామంలో 99 రోజుల ప్రగతి ప్రణాళిక ముగింపు సందర్భంగా గ్రామ సభను నిర్వహించడం జరిగింది .ఈ సందర్భంగా సర్పంచ్ ఎలుక అంజనేయులు మాట్లాడుతూ ..99 రోజుల ప్రగతి ప్రణాళిక లో భాగంగా గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పరిశుభ్రత, తాగునీరు, వీధి దీపాలు, రోడ్లు, డ్రైనేజీ, పచ్చదనం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించిన్నట్లు పేర్కొన్నారు. గ్రామంలోని ప్రతి వార్డులో ప్రజల సమస్యలను గుర్తించి దశలవారీగా పరిష్కరించేందుకు కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి చేరవేయడమే కాకుండా యువత, మహిళల అభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు చెప్పారు,గ్రామ పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ మొక్కల పెంపకం, పారిశుధ్య కార్యక్రమాలు, ఆరోగ్య శిబిరాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అలాగే తాగునీటి సరఫరా,వీధి దీపాల మరమ్మత్తులు, రోడ్ల అభివృద్ధి పనులను వేగవంతం చేయనున్నట్లు తెలిపారు.గ్రామాభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో అవసరమని, ప్రజల భాగస్వామ్యంతోనే రేణికుంటను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దగలమని సర్పంచ్ అన్నారు.కార్యక్రమంలో సర్పంచ్ ఎలుక అంజనేయులు తిమ్మాపూర్ మండలం ఎంపీడీవో రాజీవ్ మల్హోత్రా ఉపసర్పంచ్ ల్యాగల దేవేందర్ రెడ్డి,వార్డు సభ్యులు పోతుగంటి అనిల్ బావండ్ల ప్రవీణ్ బోయిని సతీష్ ఏ.ఈ,మౌనిక ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మ,వైద్య అధికారి జావేరియా,అగ్రికల్చర్ ఏ.ఈ.ఓ శ్వేత,జి.ఎన్.ఎం పద్మ, ఆశ కార్యకర్తలు,ఎలుక విజయలక్ష్మి శ్వేత కర్ర అరుణ, జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ హెచ్.ఎం శ్రీనివాస్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అంగన్వాడీ టీచర్స్,ల్యాగల స్వరూప నల్లాల రజిత గ్రామ కార్యదర్శి శ్రీధర్,ఫీల్డ్ అసిస్టెంట్ బోయిని తిరుపతి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ఓపెన్ జిమ్‌ను ప్రారంభించిన నగర మేయర్ కొలగాని శ్రీనివాస్




కరీంనగర్ నగరంలోని 6వ డివిజన్ బొమ్మకల్ లో మలయప్ప ఫౌండేషన్ సీఎస్ఆర్ (CSR) నిధులతో నూతనంగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారి "ఫిట్ ఇండియా" నినాదం స్ఫూర్తితో ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించేందుకు, ఆరోగ్యకర జీవనశైలిని ప్రోత్సహించేందుకు ఈ ఓపెన్ జిమ్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ గారి సహకారంతో, మలయప్ప ఫౌండేషన్ సీఎస్ఆర్ నిధుల ద్వారా ఈ సౌకర్యం అందుబాటులోకి రావడం అభినందనీయమని పేర్కొన్నారు.ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా ఈ ఓపెన్ జిమ్‌ను అందుబాటులోకి తీసుకువచ్చామని, యువతతో పాటు అన్ని వయస్సుల వారు దీనిని సద్వినియోగం చేసుకోవాలని మేయర్ సూచించారు.

ఈ కార్యక్రమంలో 6వ డివిజన్ కార్పొరేటర్ మేకల వెంకటేష్ గారు, మున్సిపల్ సిబ్బంది, వాకర్స్, డివిజన్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


Hello... SULTANABAD
Now Neha Concept High School
Under the management of
Siddartha
GROUP OF SCHOOLS
EMPOWER. INSPIRE. ACHIEVE
IVY
CBSE
HIGH SCHOOL
Narsaiahpalli, Mndl: SULTANABAD, Peddapalli District
90633 69083
30 YEARS OF EXCELLENCE SIDDARTHA
ADMISSIONS OPEN 2026 - 27 Day & Residential
Sripal Reddy Dasari
Chairman
K.VISHWAKSEN
TELANGANA STATE 6th RANK
TOP SSC MARKS 592 /600
KARIMNAGAR DISTRICT 1st RANK
TOTAL STRENTH - 452
ABOVE 570 MARKS - 31
ABOVE 550 MARKS - 122
ABOVE 500 MARKS - 306
30 YEARS OF EXPERIENCE
ACADEMIC EXCELLENCE
IIT FOUNDATION
TRANSPORT
RESIDENTIAL
BHAGATHNAGAR 92906 69083
MANKAMMATHOTA 9205 69083
CHOPPADANDI 91778 69083
VIDYANAGAR 99128 69083
IVY CBSE HIGH SCHOOL 90946 12222

# ఘనంగా కవ్వంపల్లి జన్మదిన వేడుకలు




మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి టేకుల శ్రావణ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేసి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా టేకుల శ్రావణ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండి పనిచేస్తూ, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తున్న నాయకుడిగా ఆయన గుర్తింపు పొందారని పేర్కొన్నారు. ఆయనకు భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించి, మరెన్నో సంవత్సరాలు ప్రజాసేవ చేసే అవకాశం కల్పించాలని ఆకాంక్షించారు. అనంతరం ఎమ్మెల్యే జన్మదినాన్ని పురస్కరించుకుని పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపెల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలు




కరీంనగర్ బస్టాండ్ చౌరస్తాలో మానకొండూరు శాసన సభ్యులు మరియు రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపెల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలను కరీంనగర్ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు.?ఈ వేడుకల్లో భాగంగా కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ అంజన్ కుమార్ మరియు కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, డాక్టర్ కవ్వంపెల్లి సత్యనారాయణ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను అధిష్టించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ మాట్లాడుతూ, జెడ్పీటీసీ స్థాయి నుండి ఎమ్మెల్యేగా ఎదిగిన డాక్టర్ కవ్వంపెల్లి రాజకీయ ప్రస్థానాన్ని గుర్తు చేశారు. యువజన కాంగ్రెస్‌కు అండగా ఉంటూ, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఆయన సారథ్యంలో గతంలో చేపట్టిన అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలు మరియు పోరాటాలను కొనియాడారు. ఎస్సీ సెల్ బలోపేతానికి, కొత్త నాయకత్వాన్ని తయారు చేయడంలో ఆయన చూపుతున్న చొరవను ప్రశంసించారు.

పాల్గొన్న నాయకులు:

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గంట కళ్యాణి శ్రీనివాస్ మహిళా నగర అధ్యక్షురాలు వెన్నం రజిత యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి శ్యామ్ సుందర్, కరీంనగర్ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కిమ్ ఫాహద్, గుర్రం వాసు, మహమ్మద్ ఇమ్రాన్, వసీం, మహేష్, ఇమ్రాన్ ఘని, శ్రీకాంత్, కరీంనగర్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు అఖిలేష్ గౌడ్, బండి శరణ్య,ఆశీష్ రెడ్డి, మనోహర్, కుమార్ మరియు ఇతర కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలు



శంకరపట్నం: జన సైన్యం :

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి తిరుపతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షిస్తూ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీలు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే నాయకత్వంలో నియోజకవర్గం అభివృద్ధి చెందాలని కోరుతూ సభలో ప్రసంగించారు.

# ప్రజల అభివృద్ధి, సంక్షేమమే నా లక్ష్యం






**జనసైన్యం సిటి**

ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తూ, వారు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు కృషి చేస్తానని మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్పష్టం చేశారు. బుధవారం ఆయన జన్మదిన వేడుకలు రేణికుంట టోల్‌గేట్ సమీపంలోని మన ఫార్మ్ కన్వెన్షన్‌లో పార్టీ శ్రేణులు, అభిమానులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కేక్ కట్ చేసి సంబరాలు జరుపగా, పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. పలువురు నాయకులు ఆయన సేవలను కొనియాడుతూ ప్రజా సంక్షేమం కోసం ఆయన చేస్తున్న కృషిని అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజల ఆశయాలు, ఆకాంక్షలను నెరవేర్చడమే తన ప్రధాన బాధ్యత అని అన్నారు. ఎన్నికల్లో ప్రజలు తనకు ఇచ్చిన మద్దతు, విశ్వాసం తనకు మరింత బాధ్యతను పెంచిందని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి పేద కుటుంబానికి చేరవేసేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని చెప్పారు. పేద, బడుగు, బలహీన వర్గాల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తానన్నారు. ప్రజలకు మరింత చేరువగా ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో ప్రజల సహకారం కూడా ఎంతో అవసరమని, అందరి భాగస్వామ్యంతో మానకొండూర్ నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఆరు మండలాల పార్టీ అధ్యక్షులు బండారి రమేశ్, ద్వావ శ్రీనివాస్ రెడ్డి, బండారి రమేశ్, కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, బొడ్డు సునిల్, లింగాల శ్రీనివాస్, పీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుధగోని లక్ష్మినారాయణ రెడ్డి, ఒగ్గు దామోదర్, జిల్లా పార్టీ నాయకులు నందగిరి రవీంద్రచారి, దావు సంపత్ రెడ్డి, గట్టు తిరుపతి, మార్కెట్ కమిటీ చైర్మన్లు పులి కృష్ణ, మర్రి ఓదెలు యాదవ్, మహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్లు చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, ఎల్గందుల ప్రసాద్, నాంపెల్లి తిరుపతి, టెంపుల్ చైర్మన్లు కోరం రాజిరెడ్డి, జెల్ల ప్రభాకర్, అంతగిరితోపాటు మండల సర్పంచులు, ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షులు, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లు, ఏఎంసీ డైరెక్టర్లు, పార్టీ గ్రామ శాఖల అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కవ్వంపల్లి జన్మదిన వేడుకలు




కరీంనగర్ కార్పొరేషన్ 7వ డివిజన్ సదాశివపల్లి స్టేజి వద్ద మానకొండూర్ ఎమ్మెల్యే,టి పిసిసి ఎస్సీ సెల్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గారి జన్మదిన సందర్భంగా బుధవారం మాజీ యూత్ అధ్యక్షులు ఎండి బాబా ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగల్ విండో చైర్మన్ రామిడి తిరుపతి,కార్పొరేటర్ ఆకుల నందిని ఉదయ్,మాచర్ల తిరుపతి,ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగేల్లి నర్సయ్య,మాజీ సర్పంచ్ కందుకూరి వెంకటస్వామి,గడ్డం ముత్యం రెడ్డి,చిలుక రాజ్ కుమార్,గుర్రం రవి,కందుకూరి శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు...

# ఘనంగా మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి జన్మదిన వేడుకలు.




రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఈ రోజు మానకొండూరు నియోజక వర్గ శాసన సభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గారి జన్మదినం వ్ర ర న్క రి ం చ ు క ు ని ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డిరి ఆధ్వర్యంలో ఇల్లంతకుంట మండల కేంద్రంలోనీ ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ముందుగా మొక్కలను నాటారు అనంతరం ఇల్లంతాకుంట మండల కేంద్రంలోని బస్ స్టాప్ ఆవరణలో మండలములోని అన్ని గ్రామాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు హాజరై ఎశ్రీఖ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదినం పురస్కరించుకుని కేక్ కట్ చేసి టపాసులు కాల్చి స్వీట్లు పంచుతూ సంబరాలు జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ మన ప్రియమైన నాయకులు ప్రజల సమస్యలు తెలుసుకుని వారికి ఇబ్బందులు కలగకుండా చేస్తూ ప్రభుత్వం నుంచి వచ్చిన అన్ని సంక్షేమ పథకాలను లబ్ధి దారులకు అందే విధంగా చూస్తన్న మన ఎశ్రీఖ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గారి కి ఇల్లంతకుంట మండలము తరపున ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఉన్నామని అన్నారు ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ .ఖఎష చైర్మన్ లు మహిళా విభాగం అధ్యక్షురాలు.సర్పంచ్ లు మాజీ ఎంపీటీసీలు గ్రామ శాఖ అధ్యక్షులు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు ఈకార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# ప్రతి నాయకుడు క్రింది స్థాయిలో కష్టపడాలి



**జనసైన్యం సిటి**

హుజురాబాద్ పట్టణ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హుజురాబాద్ పట్టణ,మండల వార్డు అధ్యక్షులు,గ్రామ శాఖ అధ్యక్షులతో ప్రత్యేక సమావేశాన్ని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఏర్పాటు చేశారు.పార్టీ బలోపేతం,సంస్థాగత విధానాలపై నాయకులతో చర్చ జరిపారు.భవిష్యత్ కాంగ్రెస్ పార్టీదనీ,దానికి అనుగుణంగా ప్రతి నాయకుడు క్రింది స్థాయిలో కష్టపడాలని సూచించారు.బూత్ స్థాయిలో సర్ పై అవగాహన కార్యక్రమాన్ని త్వరలో నిర్వహిస్తున్నామని,వార్డు,గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందించే బాధ్యత తీసుకోవాలనీ కోరారు.రానున్న రోజుల్లో మరిన్ని నూతన పథకాలు ప్రారంభిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని,కౌన్సిలర్లు,పార్టీ అధికార ప్రతినిధులు,పట్టణ,మండల అధ్యక్షులు,మహిళ అధ్యక్షురాల్లు,అనుబంధ సంఘాల నాయకులు,సీనియర్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# క్రీ.శే. స్వర్గం సరోజన- రాజేశ్వరరావు స్మారకార్థం జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్




**జనసైన్యం సిటి**

కమలాపూర్ మండలం ఉప్పల్ జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు మంగళవారం బహుమతులు అందజేశారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు, వ్యాపారవేత్త స్వర్గం రవి తన తల్లిదండ్రులు క్రీ.శే. స్వర్గం సరోజన– రాజేశ్వరరావు స్మారకార్థం జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేశారు. ఈ టోర్నమెంట్ లో వివిధ మండలాల నుంచి సుమారు 30 జట్లు పాల్గొన్నాయి. మంగళవారం జరిగిన ఫైనల్ మ్యాచ్ లో హుజూరాబాద్ జట్టు విజేతగా నిలవగా రన్నర్ అఫ్ ఉప్పల్ జట్టు నిలిచింది. విజేతలకు హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్, మున్సిపల్ చైర్పర్సన్ రొంటాల సుహాసిని, స్పాన్సర్ స్వర్గం రవిలు ఆకర్షణీయమైన ట్రోఫీలతో పాటు మొదటి బహుమతుగా బహుమతి రూ.50 వేలు, రెండో బహుమతిగా రూ.25 వేల నగదును అందజేశారు. ఈ సందర్భంగా వొడితల ప్రణవ్ మాట్లాడుతూ...క్రీడల వల్ల శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం సామాజిక నైపుణ్యాలు పెంపొందుతాయని అన్నారు. ఆటల వల్ల కండరాల బలం, గుండె ఆరోగ్యం, మెరుగైన రక్త ప్రసరణను అందిస్తూ ఒత్తిడిని తగ్గించి రోగనిరోధక శక్తిని పెంచుతుందన్నారు. బృందం కృషితో కూడిన ఆటలు యువకుల్లో నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ జట్టుగా పని చేసే నైపుణ్యాన్ని పెంచుతుందన్నారు. సీనియర్ నాయకుడు స్వర్గం రవి క్రీడలను ప్రోత్సహిస్తూ తన తల్లిదండ్రుల స్మారకార్థం టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమన్నారు. స్వర్గం రవి అందిస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రామ నాగరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఝాన్సీ రవీందర్, ఉప సర్పంచ్ సిద్ధార్థ, వార్డ్ మెంబర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట జిల్లా సివిల్ సప్లై అధికారిపై చర్యలు తీసుకోవాలి

**జనసైన్యం సిటి**



సిద్దిపేట పట్టణంలో గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లను బ్లాక్ మార్కెట్‌లో విక్రయిస్తున్నారని పలుమార్లు జిల్లా సివిల్ సప్లై అధికారుల దృష్టికి తీసుకువెళ్లినప్పటికీ, సంబంధిత అధికారులు నిర్లక్ష్య ధోరణిని ప్రదర్శిస్తూ ఎలాంటి కఠిన చర్యలు తీసుకోకపోవడం బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు పుల్లూరు ఉమేష్ పేర్కొన్నారు.సిద్దిపేట అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ కి లిఖితపూర్వక ఫిర్యాదు చేయడం జరిగింది.అక్రమంగా గ్యాస్ సిలిండర్లను విక్రయిస్తున్న వ్యక్తిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని సివిల్ సప్లై అధికారులకు అప్పగించినప్పటికీ, ఇప్పటివరకు సంబంధిత వ్యక్తులపై గానీ, గ్యాస్ ఏజెన్సీలపై గానీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆయన విమర్శించారు.ఈ అంశంపై సమగ్ర విచారణ జరిపించి, విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన జిల్లా సివిల్ సప్లై అధికారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని, అలాగే అక్రమాలకు పాల్పడుతున్న గ్యాస్ ఏజెన్సీల లైసెన్సులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా జరుగుతున్న గ్యాస్ అక్రమ వ్యాపారంపై జిల్లా యంత్రాంగం వెంటనే స్పందించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# అధికారులు సమన్వయంతో పని చేయాలి




జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

**జనసైన్యం సిటి**

క్షేత్రస్థాయిలో సమస్యలు గుర్తించి పరిష్కారానికి కృషి చేయాలి మండలాల వారీగా పూర్తి వివరాలతో నివేదికలు సమర్పించాలి కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశం.కరీంనగర్, జూన్ 10: రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పట్టు పరిశ్రమ, ఉద్యానవన, మత్స్య, పశుసంవర్ధక, వ్యవసాయ శాఖల పనితీరు, ప్రభుత్వ పథకాల అమలుపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

సమావేశంలో ఆయా శాఖల అధికారులు తమ శాఖల ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలు, రైతులకు అందిస్తున్న ప్రభుత్వ పథకాలు, వాటి ప్రగతి వివరాలను కలెక్టర్‌కు వివరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ రైతుల సమస్యలను తెలుసుకోవడానికి అధికారులు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పర్యటించాలని సూచించారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగాలని ఆదేశించారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి రైతుకు చేరేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.మండలాల వారీగా సాగు భూముల విస్తీర్ణం, సాగవుతున్న పంటలు, ఆయిల్ పామ్, వరి, పత్తి, మొక్కజొన్న, కూరగాయలు, పూలు, పండ్ల తోటల వివరాలు, భూముల స్వరూపం, వర్షపాతం పరిస్థితులు, రైతు వేదికల ద్వారా అందుతున్న సేవలు, రైతులకు అనుకూల, ప్రతికూల అంశాలపై సమగ్ర నివేదికలు సిద్ధం చేసి సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ ప్రక్రియలో మండల వ్యవసాయ అధికారులను నోడల్ అధికారులుగా నియమిస్తూ సమన్వయ బాధ్యతలు అప్పగించారు.జిల్లాలో వ్యవసాయాభివృద్ధికి సంబంధించి ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. వ్యవసాయ రంగంలో సాంకేతిక పరిజ్ఞానం, ఆధునిక సాగు విధానాలపై అవగాహన పెంపొందించేందుకు త్వరలో వ్యవసాయ విస్తరణ అధికారులకు (ఏఈఓలు) ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మిని ఆదేశించారు.జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతులకు పంటల మార్పిడి విధానం, ప్రత్యామ్నాయ సాగు పద్ధతులపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని ఆరుతడి పంటల సాగును ప్రోత్సహిస్తున్నట్లు వివరించారు.ఈ సమీక్ష సమావేశంలో ఆయా శాఖల ఉన్నతాధికారులు, డివిజన్ మరియు మండల వ్యవసాయ అధికారులు, ఉద్యానవన, పశుసంవర్ధక, మత్స్య, పట్టు పరిశ్రమ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# చొప్పదండి మున్సిపాలిటీని "బాల్య వివాహ రహిత మున్సిపాలిటీ"గా ప్రకటింపు



జనసైన్యం సిటి

గత మూడు సంవత్సరాలుగా చొప్పదండి మున్సిపాలిటీ పరిధిలో ఒక్క బాల్య వివాహం కూడా నమోదు కాకపోవడంతో, ఈరోజు (10.06.2026) నిర్వహించిన కార్యక్రమంలో చొప్పదండి మున్సిపాలిటీని అధికారికంగా "బాల్య వివాహ రహిత మున్సిపాలిటీ"గా ప్రకటించారు.

ఈ కార్యక్రమంలో చొప్పదండి మున్సిపల్ చైర్‌పర్సన్ గారి ఆధ్వర్యంలో, 1వ వార్డు నుండి 14వ వార్డు వరకు గల కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ , మున్సిపల్ ప్రజాప్రతినిధులు, స్థానిక పౌరులు పాల్గొన్నారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ అధికారి (D W O) పర్యవేక్షణలో మిషన్ వాత్సల్య సిబ్బంది, జిల్లా శిశు సంరక్షణ అధికారి (DCPO), సోషల్ వర్కర్, అలాగే ఐసీడీఎస్ గంగాధర ప్రాజెక్టు సీడీపీఓ, సూపర్వైజర్లు మరియు అంగన్‌వాడీ టీచర్ల సమన్వయంతో వివిధ శాఖల భాగస్వామ్యులతో (Stakeholders) కన్వర్జెన్స్ నిర్వహించి బాల్య వివాహాల నిరోధక చర్యలను సమర్థవంతంగా అమలు చేశారు.ఈ సందర్భంగా బాల్య వివాహాల నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యం, అవగాహన కార్యక్రమాలు, ప్రభుత్వ శాఖల సమన్వయం మరియు స్థానిక ప్రజల సహకారం ముఖ్య పాత్ర పోషించాయని తెలిపారు. భవిష్యత్తులో కూడా చొప్పదండి మున్సిపాలిటీ పరిధిలో బాల్య వివాహాలు జరగకుండా నిరంతర పర్యవేక్షణ చేపడతామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా బాలల హక్కుల పరిరక్షణ, బాలికల విద్యాభివృద్ధి మరియు బాల్య వివాహాల నివారణలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

"బాల్య వివాహ రహిత సమాజం – బాలల సురక్షిత భవిష్యత్తుకు బలమైన పునాది"

# పాఠశాలల ప్రారంభోత్సవం పండగల నిర్వహించాలి

**జనసైన్యం సిటి**

ఈరోజు జరిగిన ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ లతో జరిగిన సన్నాహక సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి,కరీంనగర్ చీ.ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులకు తగు సూచనలు చేసినారు. పాఠశాలలు ఈ విద్యా సంవత్సరం నుండి 15 జూన్ రోజున సోమవారం ప్రారంభం కాబోతున్న సందర్భంగా బడిబాటను నిర్వహించి గత సంవత్సరాని కంటే ప్రతి పాఠశాలలో 10% విద్యార్థుల నమోదు సంఖ్యను పెంచాలని తెలియ జేశారు.

పాఠశాల పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉంచాలని మధ్యాహ్న భోజనము సుచి శుభ్రతతో కూడిన ది అందించాలని పాఠశాలలో ఎలక్ట్రిసిటీ/ విద్యుత్తు వసతులన్నీ ఉండేలా చూడాలని, టెక్స్ట్ బుక్స్ నోట్ బుక్స్ అందించాలని, పర్ఫామెన్స్ గ్రేట్ ఇండెక్స్ లో జిల్లాను ముందు వరుసలో ఉంచే విధంగా చూడాలని, నూతనంగా ఎంపికైన పూర్వ ప్రాథమిక పాఠశాలలో ఆయా మరియు ఇన్స్ట్రక్టర్ల నియామక ప్రక్రియ జరుగుతుందని వాటికి పెయింటింగ్స్ మరియు ఫర్నిచర్ అంతా త్వరలో అందజేయడం జరుగుతుందని,

కేజీబీవీ మోడల్ పాఠశాలల్లో కూడా పిల్లల ఆరోగ్యం పట్ల పరిశుభ్రత పాఠశాల పరిశుభ్రత పట్ల శ్రద్ధ వహించాలని

ఎన్ ప్రశాంత్ రెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి.




పాఠశాలల్లో పని చేసే ఉపాధ్యాయులంతా కోఆర్డినేషన్తో విద్యార్థులకు మంచి విద్యను అందించాలని, ప్రైవేటు పాఠశాలల్లో ఫీజు స్ట్రక్చర్, ఉపాధ్యాయుల సాలరీ స్ట్రక్చర్, డిస్ప్లే చేయాలని, అన్ని పాఠశాలల్లో ఈ విద్యా సంవత్సరం నాణ్యమైన విద్యను అందించే విద్యార్థుల బంగారు భవిష్యత్తు కు పునాదులు వేయాలని తెలిపినారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్లు, డి సి ఈ బి సెక్రటరీ, పరీక్షల విభాగాధికారి మొదలగు వారు పాల్గొన్నారు.



**శ్రీహాస్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు**



**రాజేష్ కు జన్మదిన శుభాకాంక్షలు**

# ప్రతి పాఠశాల ప్రొఫైల్ తయారు చేయండి




**జనసైన్యం సిటి**

ప్రభుత్వ పాఠశాలలను విద్యార్థులకు ఆకర్షణీయంగా, అత్యుత్తమ విద్యా కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు విద్యాశాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశించారు. బుధవారం రాత్రి కలెక్టర్ తన చాంబర్‌లో విద్యాశాఖ అధికారులతో నిర్వహించిన సుదీర్ఘ సమీక్ష సమావేశంలో పాఠశాలల అభివృద్ధి పనులు, మధ్యాహ్న భోజన పథకం, బడిబాట కార్యక్రమం, వర్షాకాలం నేపథ్యంలో చేపట్టాల్సిన ముందస్తు చర్యలు, పాఠశాలల పునఃప్రారంభ ఏర్పాట్లపై సమగ్రంగా చర్చించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలల నిర్వహణ, పర్యవేక్షణలో మండల విద్యాశాఖ అధికారుల (ఎంఈఓలు) పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రతి పాఠశాలకు సంబంధించిన మౌలిక వసతులు, విద్యార్థుల సంఖ్య, హాజరు శాతం, విద్యా ప్రమాణాలు బోధన బోధనేతర సిబ్బందికి సంబంధించిన తదితర అంశాలు..అభివృద్ధి పనులు, అవసరాలు వంటి అన్ని అంశాలపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ప్రతి పాఠశాలకు సంబంధించి సమగ్ర ప్రొఫైల్ సిద్ధం చేసి ఎప్పటికప్పుడు నవీకరించాలని ఆదేశించారు. అన్ని అంశాలను జోడించాలని సూచించారు. పాఠశాలల్లో చేపడుతున్న సివిల్ వర్క్స్ పనులు ఎక్కడైనా పెండింగ్‌లో ఉంటే వాటిని వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు సురక్షితమైన, పరిశుభ్రమైన వాతావరణం కల్పించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని సూచించారు. కొత్త విద్యా సంవత్సరం ప్రారంభాన్ని దృష్టిలో ఉంచుకుని 'బడిబాట' కార్యక్రమాన్ని ఉద్యమంలా నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని, తల్లిదండ్రులకు ప్రభుత్వ విద్యా సంస్థలలో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, నాణ్యమైన విద్య గురించి విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థుల హాజరు శాతం పెరిగేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని, విద్యా ప్రమాణాల మెరుగుదలకు ఎంఈఓలు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. రాబోయే వర్షాకాలంలో పాఠశాలల్లో నీటి నిల్వలు, పైకప్పుల లీకేజీలు, విద్యుత్ భద్రత, పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.పాఠశాలల్లో అత్యవసర మరమ్మతులు అవసరమైతే వెంటనే పూర్తి చేయాలని, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని పేర్కొన్నారు. ప్రతి అధికారి తన పరిధిలోని పాఠశాలలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, విద్యార్థులకు ఉత్తమ విద్య అందేలా కృషి చేసి ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శవంతమైన విద్యా కేంద్రాలుగా తీర్చిదిద్దాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే సిపిఓ ఆఫీసు గణాంక అధికారి కిషన్ రావు, మండల విద్యాశాఖ అధికారులు, కోఆర్డినేటర్లు, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జెన్ జెడ్ పాటని రిలీజ్ చేసిన కేంద్రమంత్రి బండి సంజయ్.




భారత ప్రధాని నరేంద్రమోడి నేటితో 12 ఏళ్ల పరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరెడ్ల ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యంలో మోదిపై రూపొందించిన మాస్ జెన్ జెడ్ ర్యాప్ సాంగ్ ని బుధవారం రోజున కరీంనగర్లోని శ్రీ మహాశక్తి దేవాలయంలో కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ చేతుల మీదుగా పాటను విడుదల చేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ దేశం కోసం,నేటి యువత కోసం నిర్విరామంగా పనిచేస్తున్న ప్రపంచనేత మోదిపై చేసిన పాట బాగుందని కొనియాడారు.మోదీ యువతకోసం ప్రవేశపెట్టిన అనేక పథకాలను బీజేవైఎం ఆధ్వర్యంలో వారికి చేరవేసే విధంగా కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ,కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ ,డిప్యూటీ మేయర్ సునీల్ రావు , బిజెపి రాష్ట్ర ,జిల్లా నేతలు , కార్పోరేటర్లు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఒకే వస్తువు - ఓకే ధర సాధన కోసం జూన్ 12 న చలో ఢిల్లీ

**జనసైన్యం సిటి**



ఎం ఆర్ పి ప్రస్తుతం వినియోగదారుల రక్షణ సాధనం కాకుండా, మార్కెటింగ్ , ధరల మోసం చేసే సాధనంగా మారిందని, మాక్సిమం రిటైల్ ప్రైస్ (ఎమ్మార్పీ)నియంత్రణ చట్టం తీసుకురావాలని , వస్తువులపై ధరల ముద్రణ కోసం ఏ బి జి పి దేశవ్యాప్త ఉద్యమం నిర్వహిస్తుందని, అందులో భాగంగానే ఈనెల 12న ఒకే వస్తువు - ఓకే ధర సాధన కోసం జూన్ 12 న చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అఖిల భారతీయ గ్రహక్ పంచాయతీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగమల్ల సురేష్ తెలిపారు. ఈ మేరకు బుధవారం రోజున నాగమల్ల సురేష్ మీడియాకు ప్రకటన విడుదల చేశారు. మొదటగా వినియోగదారుల్లో అవగాహనా కల్పించి, ప్రధానమంత్రి నరంద్ర మోదీ కి దేశ వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ల ద్వారా వినతి పత్రాలను సమర్పించే కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. కంపెనీలు తమ ఇష్టానుసారం అత్యధిక ఎమ్మార్పీ పెట్టి తర్వాత భారీ డిస్కౌంట్లు ప్రకటించి వినియోగదారులను మోసం చేస్తు అసలు తయారీ ఖర్చుతో పోలిస్తే ధరలు అనేక రెట్లు పెంచుతున్నారని ,.ఆన్‌లైన్లో మాల్స్‌లో ఒకే వస్తువుకు విపరీత ధర తేడాలు ఉంటున్నాయన్నారు. వినియోగదారుడికి అసలు ధర, లాభం, సరైన విలువ గురించి స్పష్టత ఉండడం లేదన్నారు. అందుకే ఎబిజీపి వినియోగదారులను చైతన్యవంతులు చేయడానికి, మోసాలను అరికట్టడానికి దేశవ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. ప్రధానంగా ఎం.ఆర్.పి పై గరిష్ట పరిమితి (సీలింగ్) నిర్ణయించే చట్టం తీసుకురావాలనీ,ఉత్పత్తిపై తయారీ ఖర్చు జీఎస్టీ చెల్లించిన మొదటి అమ్మకపు ధర.తప్పనిసరిగా ముద్రించాలనీ,మోసపూరిత డిస్కౌంట్ లపై నిషేధం విధించాలనీ, ఎమ్మార్పీ దుర్వినియోగాన్నినియంత్రించేందుకు స్వతంత్ర కమిషన్/అథారిటీ ఏర్పాటు చేయాలని, ఉల్లంఘనలకు కఠిన శిక్షలు విధించేలా చట్ట సవరణలు చేయాలనే డిమాండ్లతో జూన్ 12,2026 న చలో ఢిల్లీ ప్రోగ్రాం ను నిర్వహిస్తున్నామని , ఇందులో భాగంగా జంతర్ మంతర్ వద్ద ధర్నా కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కారిక్రమానికి తెలంగాణ ప్రాంతం నుండి ఏబీజీపీ కార్యకర్తలతో పాటు కన్స్యూమర్ క్లబ్స్ సభ్యులు తరలి వెళ్ళనున్నారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

# రోడ్డు మంజూరు చేయాలని మంత్రికి విన్నపం

**జనసైన్యం సిటి**



తమ గ్రామానికి రోడ్డు మంజూరు చేయాలని కోరుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ కు వినతి పత్రాన్ని అందజేసినట్లు మంత్రి వీరాభిమాని కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గుగులోత్ రవీందర్ నాయక్ తెలిపారు. బుధవారం అక్కన్నపేట మండలం మల్చెరువు తండా గ్రామపంచాయతీ పరిధిలోని దుబ్బతండా వాసులు సరైన రోడ్డు సౌకర్యం లేక ఇబ్బందులకు గురవుతున్నారని పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి దృష్టికి తీసుకు వెళ్లినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ అనుకూలంగా స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడినట్టు తెలిపారు. హుస్నాబాద్ నియోజకవర్గం అభివృద్ధి దిశగా తీసుకెళుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్ తండాల అభివృద్ధికి మరిన్ని నిధులు మంజూరు చేసి మరింత అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.



వడ్డేపల్లి మల్లేశం

# ఆత్మహత్యల్లో అగ్ర భాగాన భారత దేశం

మూడవ ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని సంబరపడుతుంటే ఆత్మహత్యల్లో కూడా అగ్ర బాగాన ఉండడం ఆందోళన కలిగించే విషయం .వి సామాజిక, ఆర్థిక కారణాలు ఎన్నున్నా పాలనా వైఫల్యాలు కూడా కారణమౌ తున్నాయి కదా!

భారతదేశం ఇటీవల ప్రపంచంలోనే మూడవ ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని ప్రభుత్వంతో సహా అన్ని వర్గాలు నొక్కి చెబుతుంటే మానవ వనరుల ఉనికికే విగాథము కలిగించే ఆత్మహత్యలు కూడా భారతదేశంలో పెద్ద మొత్తంలో జరగడం ఆర్థిక వ్యవస్థకు పెను సవాల్ లాంటిది. కారణాలను విశ్లేషిశీ చి, గణాంకాలు పొందుపరిచి ప్రజలకు తెలియజేస్తారు కానీ పాలనాపరమైన వైఫల్యాలు ఉన్నచోట నొక్కి చెప్పడం ద్వారా నిర్వహణ లోపాలను సవరించుకున్నట్లయితే సామాజిక ఆర్థిక రంగాల్లోని అనేక అంశాలలో ఆత్మహత్యలను తగ్గించే అవకాశం మెండుగా ఉంటుంది. ఉపాధి లేక పేదరికంతోని అవమానాలు, పిల్లలను చదివించుకోలేక, కుటుంబ భారాన్ని మోయలేని దౌర్భాగ్య పరిస్థితులు ఈ దేశంలో ఇప్పటికీ తాండవిస్తుంటే మూడవ ఆర్థిక వ్యవస్థ ఏ రకంగా కొలమానం అవుతుందో ఒక్కసారి పాలకులు కూడా ఆలోచించాలి. 2024 కేంద్ర ప్రభుత్వ యాక్సిడెంట్ డెత్ అండ్ సూసైడ్ ఇన్ ఇండియా నివేదిక ప్రకారంగా 2024 సంవత్సరంలో కారణాలు ఏవైతే నేమి మొత్తంగా 1,70,000 మంది మరణాలకు పాల్పడ్డారనేది చేదు నిజం. సహజంగా కుటుంబ సమస్యల వల్లనే ఎక్కువ కలహాలు కయ్యాలు చివరికి ఆత్మన్యునతకు గురికావడంతో అవమాన భారం మోయలేక ఆత్మహత్యలు చేసుకోవడంలో మేధావులు బుద్ధి జీవులు కూడా ఉన్నారంటే సమస్య తీవ్రతను అర్థం చేసుకోవచ్చు.

**ఆత్మహత్యల గణాంకాలను పరిశీలిస్తే**

ప్రతి ఏటా కొనసాగుతున్న ఈ ఆత్మహత్యల పర్వం అభివృద్ధి చెందుతున్న మన భారతదేశానికి ఎంతో అవరోధం. ప్రజాసామిక వ్యవస్థ మన గలిగిన ఈ దేశంలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచుకోవలసిన తరుణంలో వాడిపోయిన పువ్వుల్లా నేలరాలుతూ ఉంటే ప్రణాళికలు ఎన్ని వేసుకున్న ఫలితం ఏముంటుంది? ముఖ్యంగా ఈ వర్గాలలో కాయకష్టం చేసే వాళ్ళు, కార్మికులు,రైతులు, చేతివృత్తుల వాళు ్ళ, వీధి, చిరు వ్యాపారులు, శ్రమజీవులే ఎక్కువగా ఉంటారనేది నగ్న సత్యం. అంటే దేశ ఉత్పత్తిలో కీలక పాత్ర పోషించే ఈ వర్గాలు కనుమరుగైతే ఒక్కసారి ఆలోచించండి .

కుటుంబ సమస్యల వల్ల 33.5%, అనారోగ్యంతో 17.9%, మత్తు పదార్థాలు మద్యానికి బానిస కావడం వల్ల 7.6%, వైవాహిక అంతర్గత సమస్యల వాళ్ల 5 శాతం, ప్రేమ విఫలం కావడం వల్ల 4.6%, ఇక అప్పులపాలై సమాజానికి ముఖం చూపించుకోలేక దివాలా తీసిన వాళ్లు 4.4% చనిపోతున్నారు. పరీక్షల్లో ఫెయిల్ అయి 1.2% ఆత్మహత్యలు చేసుకుంటే ఇక తమకు ఉద్యోగం రాదని ఆవేదనతో చనిపోతున్న వాళ్ళు 1.5%, ఆత్మీయుల మరణం తట్టుకోలేక 1.2% వృత్తి సమస్యల వల్ల 1.2%, ఆస్తి తగాదాల్లో విఫలం కావడం వల్ల 0.7, ఆర్థిక పరిస్థితి దయనీయంగా ఉన్న కారణంగా పేదరికం కాటుకు బలవుతున్న వాళ్లు 0.6% ,సామాజిక హోదా- అవమాన భారంతో 0.5%, అక్రమ సంబంధాలు 0.5%, ఇతర వైయక్తిక కారణాలు 9.5% కాగా 10.1% మరణాలకు అంతుచిక్కని పరిస్థితులని నివేదిక సారాంశం.

**ప్రభుత్వ పాత్ర ప్రతి చోట కీలకం:-**

ఆత్మహత్యలకు దారితీస్తున్నటువంటి పరిస్థితులను విశ్లేషిస్తే పాలనాపరమైన లోపాలు స్పష్టంగా కనబడుతున్నాయి. మత్తు పదార్థాలు డ్రగ్ మద్యాన్ని ప్రభుత్వమే పెంచి పోషించి దురలవాటు చేసి అనారోగ్యం పాలయితే ఆత్మహత్యలు చేసుకునేది పాలకుల వల్ల కాదా?. ఇక ఉపాధి కల్పించి పేదరికం బారిన పడకుండా ఆత్మగౌరవంగా బ్రతికే పరిస్థితి కల్పించవలసిన ప్రభుత్వాలు వ్యక్తిగత జీవితంలో ఎలాంటి ప్రమేయం లేకుండా ప్రజలను గాలికి వదిలితే అవమాన భారంతో కృంగిపోరా? విద్యా వ్యవస్థలోని లోపాలు పేపర్ లీకేజీ వంటి కారణాలు కూడా ఆత్మహత్యలను పురి కొలుపుతున్నాయంటే ఇవన్నీ చట్టబద్ధమైన హత్యలు కాక మరేమిటి? ఇక పేదరికం కాటు వేసిన అనేకమంది కొనుగోలు శక్తి లేక కనీస జీవితం గడపడమే కష్టమవుతున్న తరుణంలో అనారోగ్య భారాన్ని భరించలేక చికిత్స చేయించుకోలేక కుటుంబాలకు కుటుంబాలే మృత్యువాత పడడానికి గమనిస్తే ఇదంతా ఎవరి దయవల్ల ప్రభుత్వాల బాధ్యత లేదా? ఇప్పటికీ ఉచిత విద్య వైద్యం గాలిలో దీపం లాగా వేలాడుతూ ఉంటే భరోసా ఇవ్వని పాలకుల కర్కశత్వం వల్ల కార్మికులు, రైతుల మాదిరిగా తమ పిల్లలను



చదివించుకోలేక పెట్టుబడులు పెట్టలేక అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్న కోట్లాదిమంది తల్లితండ్రులు.....

ఇక సామాజిక పరమైన సందర్భాలలో అక్రమ సంబంధాలు ఆస్తి తగాదాలు వృత్తిపరమైన సమస్యలు ప్రేమ వ్యవహారాలు వివాహ సంబంధ కుటుంబ పరమైన సమస్యల విషయంలో కూడా ప్రజలకు భద్రతను భరోసాను ఇవ్వవలసినటువంటి ప్రభుత్వాలు మిన్నకుండడం వల్ల కోర్టుల చుట్టూ పోలీసు వ్యవస్థ మధ్యన తిరుగుతూ ఆత్మస్థైర్యాన్ని కోల్పోయి ఖర్చులకు డబ్బులు లేక నా అనే వాళ్ళు లేక న్యాయసహాయం అందక చనిపోతున్న వాళ్లు కోకొల్లలు. నేరం ఆరోపించబడి ఆ కారణంగా అరెస్ట్ చేస్తే జీవితాంతం జైలు శిక్ష అనుభవించి ఎందుకు జైలు శిక్ష విధించబడిందో వాళ్ల నేరం ఏమిటో తెలియకుండానే మృత్యువాత పడుతున్నటువంటి తీరు భారత దేశంలో ఒక ప్రత్యేకత. తీరా దశాబ్దం తర్వాత న్యాయవ్యవస్థ నిర్దోషి అని తీర్పిస్తే అప్పటికే వాళ్లు అనారోగ్యం పాలై మృత్యు స్థాయికి చేరుకుంటుంటే ఇక వీళ్ళ మరణాలకు ప్రభుత్వం కొంతైనా బాధ్యత లేదా? చట్టబద్ధమైన కేసుల విషయం లోపల కూడా దశాబ్దాల తరబడి కాలయాపన కావడంతో కోర్టులు పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరిగి తమ ఆస్తిత్వాన్ని కోల్పోయి యావదాస్తిని అమ్ముకొని దగ్గరి మార్గము కానరాక కుటుంబాలకు కుటుంబాలే కనుమరుగవుతున్న సంఘటనలు ఎన్నో. ఈ రకంగా ప్రజల్లో భద్రతా భరోసాను నింపకపోవడం, సకాలంలో న్యాయవ్యవస్థ పరిష్కారాలు చూపే విధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోకపోవడం, అకారణంగా అరెస్టు చేసి హింసించి ఆదరువు లేనటువంటి పేద వర్గాలు ఆత్మహత్యలనే ఆశ్రయిస్తూ ఉంటే సామాజిక రాజకీయ ఆర్థిక జీవన విధానం భారత దేశంలో ప్రజలు తల ఎత్తుకొని బ్రతికే విధంగా లేకపోవడం వల్ల సంపద కొద్ది మంది చేతుల్లో కేంద్రీకృతమై పేదరికం వెక్కిరిస్తూ ఉంటే అయోమయానికి గురై నా అనే వారు లేని దుస్థితిలో ఇక మరణమే శరణ్యం అనుకుంటున్న సందర్భాలు ఎక్కువే.

ఆత్మహత్యలకు కారణాలు, సాంకేతికపరమైన అంశాలు, నివారణోపాయాలు, పాలనాపరమైన చర్యలను ప్రభుత్వాలు మానసిక వేత్తలు సామాజికవేత్తలు అధికారులతో సమీక్షించడం ద్వారా ప్రజల ఆర్థిక స్థితిగతులలో విప్లవాత్మక మార్పులను తీసుకురాగలిగితే, ఉచిత విద్య వైద్యాన్ని సమర్థవంతంగా నిర్వహించగలిగితే, ప్రజల కొనుగోలు శక్తిని గణనీయంగా పెంచి ఆత్మస్థైర్యాన్ని నింపగలిగితే, చిన్నాచితకా సామాజిక ఆర్థిక కుటుంబ సమస్యలు పెద్దగా ప్రభావితం చేయవు. కానీ ఆర్థికంగానే కృంగిపోయి తట్టుకోలేని పరిస్థితిలో చిన్న సమస్య కూడా పెద్ద కారణమవుతుంటే నేలరాలడం వాంఛనీయం కాదు. మెజారిటీ యువత ఉన్న భారతదేశంలో యువశక్తిని కాపాడుకోవాల్సిన అవసరం వాళ్ల తల్లిదండ్రులకు మాత్రమే కాదు పాలకులకు కూడా ఉంది. వివిధ రంగాలలో నిపుణులుగా తయారు చేసుకోవడం ద్వారా వారి భాగస్వామ్యాన్ని ప్రభుత్వాలు స్వీకరించగలిగితే శాస్త్ర సాంకేతిక రంగాలతో పాటు అన్ని విభాగాలలోను నిపుణులు ఉండే ఆస్కారం ఉంటుంది. యువత మరింత చైతన్యమై ప్రజా జీవితంలో ప్రగతి వైపు కొనసాగాలంటే యువతను చెడు దారి పట్టిస్తున్నటువంటి మధ్యము డ్రగ్స్ మత్తు పదార్థాలు ధూమపానము క్లబ్బులు పబ్బులు ఈ ఈవెంట్లను కనుచూపు మేరలో లేకుండా చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానికి కాదా? చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకున్నట్లు హత్యలు అత్యాచారాలు ఆత్మహత్యలు జరిగిన తర్వాత విచారణ కమిటీల పేరుతో కాలయాపన చేస్తే ప్రయోజనం ఏముంటుంది? కుటుంబాల ఆర్థిక సామాజిక పరిస్థితులు బలంగా ఉంటే దేశం కూడా బలంగా ఉంటుంది అప్పుడు సమస్యలు లేని భారతావని ఆవిష్కృతమవుతుంది. కానీ రాజకీయ పార్టీలు ప్రభుత్వాలు తమ మనుగడ కోసం ప్రతిపక్షాలతో విమర్శలతోనే కాలం గడిచిపోతూ ఉంటే ప్రజల గురించి పట్టించుకునే అవకాశం పాలకులకు ఎక్కడిది? అందుకే ప్రతి ఏటా ఆత్మహత్యల సంఖ్య గణనీయంగా పెరుగుతూ ఉంటే ప్రభుత్వాలు ఏం చేస్తున్నట్లు? కారణాలను అన్వేషించి పరిష్కారాలను వెతికి సామాజిక ఆర్థిక రాజకీయపరమైనటువంటి ప్రజా జీవితంలో మెరుగైన పరిస్థితులను తీసుకు రాగలిగితే సగానికి పైగా ఆత్మహత్యలను కట్టడి చేసే అవకాశం ఉంటుంది. కావలసింది ప్రభుత్వ పరంగా ప్రజలకు యువతకు భరోసా, కొనుగోలు శక్తిని పెంచడం, సంపదను అందరికీ సమానంగా పంచడం, అంతిమంగా ఆత్మస్థైర్యాన్ని ప్రజలలో పెంపొందించడం.

